
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

3rd ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 18 అక్టోబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 260 / పేజీలు : 8 / వెల : రూ.5/-

నష్టాల్లో సూచీలు.. 24,750 దిగువకు నిఫ్టీ..



పోలీసుశాఖలో ఖాళీల భర్తీ విషయంపై

## అఫిడవిట్ వేయండి

**ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాకిచ్చింది. పోలీసు ఉద్యోగాల భర్తీల విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలంటూ ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది..

2

ఏపీ ఎస్‌సీఈఆర్టీలో టీచింగ్ పోస్టులకు

## నోటిఫికేషన్ విడుదల..

దరఖాస్తుకు వారం రోజులే ఛాన్స్

ఆంధ్రప్రదేశ్ SCERT బోర్డు టీచింగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రొఫెసర్, లెక్చరర్, కో ఆర్డినేటర్ పోస్టులను ఈ ప్రకటన కింద భర్తీ చేయనున్నారు..




# సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం

తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణకాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

**మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలి**

- నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు
- మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు
- మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన
- మల్లన్న సాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి
- రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు
- రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా...
- 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి..
- నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో





**హైదరాబాద్:** తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవనమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మూసీనది అభివృద్ధి, సుందరీకరణ ప్రాజెక్టు వివరాలు వెల్లడించారు. "మూసీ దుర్గంధంలో మగ్గిపోతున్న వారికి మెరుగైన జీవితం ఇవ్వాలని ఈ ప్రాజెక్టు తలపెట్టాం. నగరం మధ్య గుండా నది వెళ్తున్న రాజధాని మరొకటి ఈ దేశంలో లేదు. దాదాపు 300 కి .మీ ప్రవహించే మూసీకి ఎంతో చరిత్ర, విశిష్టత ఉంది. మేం చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం. కొందరు మెదడులో మూసీలో ఉన్న మురికికంటే ఎక్కువ విషం నింపుకొన్నారు. మెదడులో విషం నింపుకొని మూసీ ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తున్నారు. మూసీ పరివాహక ప్రజలకు మంచి జీవితం ఇవ్వాలనేది ఈ ప్రభుత్వ ఆలోచన. మల్లన్న సాగర్, వేములఘాట్‌లో ఏం జరిగిందో గుర్తు తెచ్చుకోవాలి. రాత్రికి రాత్రే పోలీసులతో కొట్టించి, గుర్రాలతో తొక్కించి మేం ఖాళీ చేయించటం లేదు. రంగనాయక్‌సాగర్, కొండపోచమ్మ.. ఇలా ఎక్కడికైనా నేను వస్తా. నేడు మూసీ నది కాలుష్యానికి ప్రతీకగా మారింది. 1600కు పైగా నివాసాలు పూర్తిగా మూసీ నది గర్భంలో ఉన్నాయి. మల్లన్నసాగర్‌లో మునిగిపోయిన 14 గ్రామాల్లో ఎలా వ్యవహరించారో తెలుసా?

# ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి

- ఎంజీఆర్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులో తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారు
- పేదలు, అన్నార్థులకు సాయం చేశారని.. వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారు
- తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారు..
- ప్రజలు, పాలన పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని చూసి నేను స్ఫూర్తి పొందా...
- ఎంజీఆర్ తర్వాత ఆయన ఆశయాలు, నాయకత్వాన్ని జయలలిత విజయవంతం
- పళనిస్వామి నేతృత్వంలో అన్నాడీఎంకే.. ఎంజీఆర్ విలువల్ని ముందుకు తీసుకెళ్లాలి
- ఎన్నో సవాళ్లు ఎదురైనా ఆ పార్టీ తమిళనాడు ప్రజల గొంతుకగా ఉంది : పవన్ కల్యాణ్

**అమరావతి :** అన్నాడీఎంకే పార్టీకి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఎంజీ రామచంద్రన్ (ఎంజీఆర్) ఈ పార్టీని స్థాపించి తమిళనాడులో తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని.. వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని.. తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. "ప్రజల వర్తమాన అవసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాలిక భవిష్యత్తు, స్థిరాభివృద్ధికోసం ఎంజీఆర్ గొప్ప పునాది వేశారు. ప్రజలు, పాలన పట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధిని చూసి నేను స్ఫూర్తి పొందా. ఎంజీఆర్ తర్వాత ఆయన ఆశయాలు, నాయకత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారు. ఎంజీఆర్ ఆశయాలను మరింత ముందుకు



తీసుకెళ్లి ప్రజల చేత 'అమ్మ'గా గౌరవాన్ని అందుకున్నారు. పళనిస్వామి నేతృత్వంలో అన్నాడీఎంకే.. ఎంజీఆర్ విలువల్ని ముందుకు తీసుకెళ్లాలి. ఎన్నో సవాళ్లు ఎదురైనా ఆ పార్టీ తమిళనాడు ప్రజల గొంతుకగా ఉంది. ఇదంతా ఆ పార్టీ విలువల వల్లే సాధ్యమైంది" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.



# షేక్ హసీనాపై అరెస్టు వారెంట్..

**నవంబర్ 18లోగా ఆమెను అరెస్టు చేయండి**


భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది.

**ఢాకా:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారెంట్ జారీ అయింది. ఆ దేశానికి చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఈ వారెంట్ ఇచ్చింది. నవంబరు 18లోగా ఆమెను అరెస్టు చేసి తమ ఎదుట హాజరు పరచాలని ఐసీటీ చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం తన ఆదేశాల్లో పేర్కొన్నారు. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్‌హసీనా పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. తర్వాత నుంచి ఆమె భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు జరిగిన మారణహోమం, ఇతర నేరాల ఆరోపణలపై హసీనాకు వ్యతిరేకంగా ఐసీటీకి 60 ఫిర్యాదులు అందాయి. వాటిపై ట్రైబ్యునల్ ఇటీవల దర్యాప్తు ప్రారంభించింది. భారత్‌లో ఆశ్రయం పొందుతున్న ఆమెను బంగ్లాదేశ్‌కు రప్పిస్తామని, ఆమెపై అరెస్టు వారెంట్లు జారీ చేస్తామని ఐసీటీ నూతన ప్రాసిక్యూటర్ పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆమెను స్వదేశానికి

..2వ పేజీలో

# పెట్టుబడిదారులకు..

# ఏపీ స్వర్గధామం



**ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానం**

**ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు**

- ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోంది
- ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం
- కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించాం
- "వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం
- దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం
- అభివృద్ధికి ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది
- ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి
- వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది
- ఏపీలో నూతన పెట్టుబడులు కోసం ఎదురుచూస్తున్నాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు



**చండీగఢ్:** పెట్టుబడిదారులకు ఏపీ స్వర్గధామం అని ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. హరియాణా సీఎం నాయబ్ సింగ్ సైనీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఆయన అతిథిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ స్వాగతించారు. ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. "వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం. దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం. అభివృద్ధికి ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది. దేశంలో, ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి. వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది. ఏపీలో నూతన పెట్టుబడులు కోసం ఎదురుచూస్తున్నాం" అని చంద్రబాబు తెలిపారు.

**6 విధానాలు సమగ్రాభివృద్ధే లక్ష్యం**

సూర్య

శుక్రవారం 18 అక్టోబర్, 2024

## పోలీసుశాఖలో ఖాళీల భర్తీ విషయంపై...

# అఫిడవిట్ వేయండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాకిచ్చింది. పోలీసు ఉద్యోగాల భర్తీల విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారో తెలుపుతూ అఫిడవిట్ దాఖలు చేయాలంటూ ఆదేశించింది. తదుపరి విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది..**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ పోలీసుశాఖలో ఖాళీల భర్తీకి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో వివరిస్తూ అఫిడవిట్ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. పోలీసులు, సాయుధ దళాలపై పని ఒత్తిడి తగ్గించేందుకు ప్రభుత్వం యేటా ఖాళీలను భర్తీ చేస్తుండాలని, ఆ ప్రక్రియను పర్యవేక్షిస్తుండాలని హైకోర్టులకు సుప్రీంకోర్టు సూచించిందన్న విషయాన్ని గుర్తు చేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసుశాఖలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను త్వరితగతిన భర్తీ చేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హెల్ప్ ది పీపుల్ ఛారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీగురుతేజ హైకోర్టులో పిల్ వేశారు. దానిని బుధవారం విచారించిన హైకోర్టు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అఫిడవిట్ దాఖలు చేయాలని కోరింది.

**నవంబర్ 18న ఎస్ఎస్‌సీ సీహెచ్ఎస్ఎల్ టైర్-2 పరీక్ష.. వెబ్‌సైట్‌లో టైర్ 1 పరీక్ష ఫైనల్ కీ..** వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలు, విభాగాల్లో 3,712 ఖాళీల భర్తీకి నిర్వహించిన కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవెల్ ఎగ్జామినేషన్ 2024 (టైర్-1) పరీక్ష ఫైనల్ ఆన్సర్ కీ విడుదలైంది. ఈ మేరకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) అధికారిక ప్రకటన జారీ చేసింది. టైర్ 1లో అర్హత సాధించిన వారికి దేశవ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో నవంబర్ 18న సీహెచ్ఎస్ఎల్ టైర్-2 పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపింద. ఈ పరీక్షకు సంబంధించిన అడ్మిట్‌కార్డులు త్వరలో విడుదల కానున్నాయి. ఇక టైర్ 1 పరీక్షలు జులైలో నిర్వహించిన విషయం తెలిసిందే. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలో డిగ్రీ, పీజీల్లో ప్రవేశాలు పొందడానికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీని అక్టోబరు 30 వరకు పొడిగించినట్లు ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ఇ సుధారాణి ఓ ప్రకటనలో తెలిపారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీలో చేరిన ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ట్యూషన్ రుసుం చెల్లించాలని తెలిపారు. అంతకుముందు చేరిన విద్యార్థులు సైతం అక్టోబరు 30వ తేదీలోపు ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలకు అధ్యయన కేంద్రంలో సంప్రదించవచ్చు. లేదంటే 7382929570/580, 040-23680222/333/444/555 లేదా టోల్ ఫ్రీ 18005990101ను సంప్రదించవచ్చు. ఇతర వివరాలు అధికారిక వెబ్‌సైట్ లో పరిశీలించాలన్నారు.

## సుందరీకరణ కాదు..

# మూసీ నది పునరుజ్జీవం

**(మొదటిపేజి తరువాయి)** మేం ఉన్నపళంగా, నిర్దయగా ఎవరినీ ఖాళీ చేయించలేదు. నిర్వాసితులకు రెండుపడక గదుల ఇళ్లు కేటాయించి, రూ.25వేలు ఇచ్చాం. చెరువుల్లో అక్రమంగా నిర్మించుకున్న భవనాలనే హైడ్రా కూల్చింది. మూసీ పరివాహకంలో ఎవరి ఇళ్లను హైడ్రా కూల్చలేదు. చినుకు పడితే చాలు హైదరాబాద్‌లో గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అవుతోంది. రోడ్లపై పడిన వర్షపు నీరు చెరువుల్లోకి, నదుల్లోకి చేరాలా.. అలాగే రోడ్లపై ఉండాలా?" అని సీఎం ప్రశ్నించారు.

# తెదేపా కార్యాలయంపై దాడి కేసు..

### విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి

**వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీసు స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు.**




**మంగళగిరి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచారణకు హాజర య్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాధికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే, విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని, ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్‌స్టేషన్ లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ, గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డికి న్యాయస్థానం ఈనెల 24 వరకు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే 10న లుక్‌ఔట్ నోటీసులు ఎలా ఇస్తారని న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ప్రశ్నించారు. దాడి జరిగిన రోజు సజ్జల మంగళగిరికి 500 కి.మీ దూరంలో ఉన్నట్టు కోర్టుకు ఆధారాలు కూడా సమర్పించామన్నారు. పోలీసులకు విచారించే అధికారం ఉన్నట్టు.. నిందితులకూ హక్కులు ఉన్నాయన్నారు. తెదేపా కార్యాలయంపై దాడి కేసును రకరకాలుగా తిప్పుతున్నారని, దీనిపై న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. వైకాపా అధికారంలో ఉండగా 2021 అక్టోబర్ 19న ఆ పార్టీకి చెందిన మూకలు తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడికి పాల్పడ్డాయి. దీనిపై కేసు నమోదు కావడంతో ఇప్పటికే పలువురు వైకాపా నేతలను పోలీసులు విచారించారు. ఈ కేసులో సజ్జల ప్రమేయం ఉందని గుర్తించిన పోలీసులు ఆయన విదేశాలకు వెళ్లకుండా ఇప్పటికే లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. పార్టీ కార్యాలయంపై దాడి కేసులో వైకాపా నేతలు లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాశ్, తలశిల రఘురామ్‌లను ఇప్పటికే ఫలు దఫాలుగా పీఎస్‌కు పిలిపించి విచారించారు. కేసు కొలిక్కి వస్తున్న నేపథ్యంలో దాడి ఘటనలో ప్రమేయం ఉన్న ముఖ్య నాయకులను విచారించేందుకు సిద్ధం అవుతున్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా సజ్జలను విచారిస్తున్నారు.

## హమ్మయ్యా.! తీరం దాటిన

# వాయుగుండం..

### కానీ ఈ జిల్లాలకు భారీ వర్ష సూచన

**అక్టోబర్ 17, 2024 నాటికి, దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర కోస్తాంధ్రలలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులు, బలమైన గాలులకు అవకాశం ఉంది. రాబోవు మూడు రోజులకు తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొనసాగుతాయి.**



దక్షిణ కోస్తాంధ్ర దానిని ఆనుకుని ఉన్న ఉత్తర కోస్తా తమిళనాడులో కేంద్రీకృతమైన బాగా గుర్తించబడిన అల్పపీడనం దీని అనుబంధ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ.ల ఎత్తు వరకు విస్తరించి, ఎత్తుకు వెళ్ళేకొలది నైరుతి దిశగా వంగి ఉంటుంది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ రాగల 06 గంటల్లో బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశముంది. ఉత్తర అండమాన్ సముద్ర ప్రాంతములో అక్టోబర్ 20 వ తేదీకల్లా ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశముంది . దీని ప్రభావంతో అక్టోబరు 22 నాటికి మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని, ఆ తర్వాత అది వాయువ్య దిశగా పయనించి మరింత బలపడే అవకాశం ఉంది.

# షేక్ హసీనాపై అరెస్టు వారెంట్..

**(మొదటిపేజి తరువాయి)** రప్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. హసీనా పాలనపై తీవ్ర నిరసన వ్యక్తంచేసిన విద్యార్థి సంఘాలు ఆమె భారత్‌లో ఉండటాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఇదిలాఉంటే.. హసీనాను చట్టబద్ధంగా తమ దేశానికి అప్పగించాలంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) భారత ప్రభుత్వాన్ని డిమాండు చేసిన సంగతి తెలిసిందే. మరోపక్క ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయిన సంగతి తెలిసిందే. హసీనా హయాంలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లా హెూం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు కొన్ని నిర్దిష్ట దేశాలు వీసా లేకుండా ప్రయాణించే వీలు ఉంటుంది. ఆగస్టు 5న పదవి నుంచి దిగిపోయి భారత్‌కు చేరుకున్న తర్వాత బహిరంగంగా ఎక్కడా కనిపించలేదు. ఇదిలా ఉంటే.. హసీనాను బంగ్లాకు రప్పించడానికి యూనస్ ప్రభుత్వం అన్ని యత్నాలు చేస్తుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ గతంలో పేర్కొంది. హసీనాను అప్పగించాలా, వద్దా అనే విషయంపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత భారత్‌పైనే ఉందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

## గులాబీ దళపతి ఎందుకు

# సైలెంట్ అయ్యారు?

### జనంలోకి మాజీ సీఎం రాక అప్పుడేనా..?

**తెలంగాణ మాజీ సీఎం కేసీఆఆర్ జనానికి కనిపించి చాలా రోజులైపోయింది. ఆ మధ్య అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఓ రోజు సభకు హాజరయ్యారు అంతే. జిల్లాల నుంచి వచ్చిన క్యాడర్, లీడర్లతో అప్పుడప్పుడు ఫాంహౌస్‌లోనే సమావేశాలు నిర్వహించారు.**

కేసీఆర్ రాజకీయ వ్యూహాల్లో మౌనానిది కీలక పాత్ర. ఆయన కీలకమైన విషయాల్లో మౌనంగా ఉంటారు. సరైన సమయం చూసి ఎంటర్ అవుతారు. మరి ఇన్ని ఇష్యూస్ ఉన్నా కేసీఆర్ రియాక్ట్ కాకపోవడానికి కారణం ఏంటి..? అధికార పార్టీకి టైమ్ ఇస్తున్నారా..? సమయం కోసం ఎదురు చూస్తున్నారా..? అన్న చర్చ తెలంగాణ వ్యాప్తంగా సాగుతోంది.




తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం మినహా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ బయటకు రాలేదు. మధ్యలో ఒక్కసారి మాత్రం తెలంగాణ భవన్ లో సమావేశం ఏర్పాటు చేసి శాసనమండలి నేతగా మధుసూదనాచారిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఇక ప్రజా సమస్యల విషయంలో, ప్రభుత్వం వ్యతిరేకతపై, ఇప్పటివరకు ఈ తెలంగాణలో హాట్ హాట్ గా ఉన్న హైడ్రా, మూసి పరివాహక బాధితులు, రైతులు, రుణమాఫీ ఇలా ఏ అంశం లోను కనీసం ప్రెస్ నోట్ కూడా విడుదల చేయలేదు. తెలంగాణలో ఎంత రచ్చ జరుగుతున్న ఆయన మాత్రం ఫామ్ హౌస్ కే పరిమితవయ్యారు. ఇందుకు కారణం కొత్తగా ఏర్పాట ప్రభుత్వానికి కనీసం ఏడాదైనా సమయం ఇవ్వాలని ఆయనే మొదట్లోనే చెప్పారు. పార్టీ నేతలు కూడా కేసీఆర్ బయటకు రావాలని ప్రజల తరపున నిలబడాలని ప్రజలు కోరుకుంటున్నా ఆయన మాత్రం ప్రభుత్వం హనీమూన్ పీరియడ్ అయిపోయిన తర్వాతే ఆయన మాట్లాడతారు అంటూ చెప్పుకొచ్చారు. గత ఏడాది డిసెంబర్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఈ డిసెంబర్ తో ప్రభుత్వానికి వన్ ఇయర్ కంప్లీట్ అవుతుంది. దీంతో కెసిఆర్ ప్రజలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నట్లుగా పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందుకోసం ఏర్పాట్లు కూడా చేస్తున్నాయి. ఇప్పటికే పార్టీ చేపడుతున్న కార్యకలాపాల్లో కేసీఆర్ బ్యాక్ గ్రౌండ్ లో విహాత్మకంగా వ్యవహరిస్తున్న%ౌ% ఇకపై ఫ్రంట్ రోలో నిలబడబోతున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. రైతుల సమస్యల నుంచి గ్రేటర్ హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతల వారికి ప్రతి అంశంపై కేసీఆర్ డిసెంబర్ లో స్పందించబోతున్నారు. కేవలం ప్రెస్ మీట్ కె పరిమితం కాకుండా ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాల్లోనూ పాల్గొననున్నారు. జిల్లా యాత్రలు కూడా చేయబోతున్నట్లు సమాచారం. డిసెంబర్లో కేసీఆర్ పూర్తి రాష్ట్రస్థాయి కమిటీతోపాటు, జిల్లా మండల కేంద్రాల్లోనూ పార్టీ కమిటీలను నియమిస్తారు. అనేక ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసి ఆయనే స్వయంగా పాల్గొనబోతున్నారు. ఒక ఏడాది కాలంగా కేసీఆర్ స్పీచ్ లను మిస్ అయిన తెలంగాణ ప్రజలకు ఇక డిసెంబర్‌లో ఫుల్ మీల్స్ ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

## 'టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్

# వాయిదా వేయాల్సిందే'

### అభ్యర్థుల ఆందోళన

**ఓవైపు తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు వడివడిగా సాగుతుంటే.. మరోవైపు ఈ పరీక్షలు వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ లోని అశోక్ నగర్ లో పెద్ద ఎత్తున అభ్యర్థులు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేపట్టడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు..**

**హైదరాబాద్ :** తెలంగాణ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలంటూ కొందరు అభ్యర్థులు బుధవారం (అక్టోబరు 16) రాత్రి హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఆందోళన చేపట్టారు. అక్టోబర్ 21 నుంచి జరగనున్న మెయిన్స్ పరీక్షలను వాయిదా వేయాలని, అలాగే గతంలో జరిగిన ప్రిలిమ్స్‌లో తప్పులనూ సవరించాలని డిమాం డ్ చేశారు.



జీవో నం.29ను రద్దు చేసిన తర్వాతే పరీక్షలను నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రమంలో ఆందోళన చేపట్టిన అభ్యర్థులంతా ఒక్కసారిగా రోడ్డుపైకి దూసుకు రావడంతో.. స్థానికంగా వాహన దారులకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్డుపై రద్దీ పెరిగి ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోయింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు అభ్యర్థులను అదుపులోకి తీసుకుని వివిధ పోలీసు స్టేషన్లకు తరలించి, ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

**హైదరాబాద్‌లో 8 పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్: కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఇదిలా ఉంటే.. మరోవైపు టీజీపీఎస్సీ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 21వ తేదీ నుంచి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే హాల్ టికెట్లను కూడా విడుదల చేసింది. గ్రూప్ 1 మెయిన్స్ హైదరాబాద్ పరిదిలో జరగనుండటంతో పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేస్తుంది. హైదరాబాద్ జిల్లాలో 5613 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, అందుకు ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. అక్టోబరు 21 నుంచి 27 వరకు పరీక్షలు జరుగుతాయని, మెయిన్స్‌కు అర్హత సాధించిన అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిం చారు. ఆయా తేదీల్లో అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారని, మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత గేట్లు మూసి వేస్తారని తెలిపారు.

# నష్టాల్లో సూచీలు.. 24,750 దిగువకు నిఫ్టీ..

### బజాజ్ ఆటో 13% డౌన్


**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 494, నిఫ్టీ 221 పాయింట్లు చొప్పున నష్టపోయాయి.**

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిశాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ మదుపర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్ఠానికి చేరాయి. నేడు వెలువడనున్న విప్రో, ఇన్ఫోసిస్ త్రైమాసిక ఫలితాలపై మదుపర్లు దృష్టి సారించనునున్నారు. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు ఇవాళ 13 శాతం మేర కుంగాయి. సెన్సెక్స్ ఉదయం 81,758.07 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,501.36) లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.07గా ఉంది. సెన్సెక్స్‌లో నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు నేడు భారీ నష్టాల్లో ముగిశాయి. ఎన్ఎస్ఈలో 13.11 శాతం క్షీణించి రూ.1523 నష్టంతో రూ.10,093.50 వద్ద ముగిశాయి. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1,385 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదే కాల లాభం రూ.2,020 కోట్లతో పోలిస్తే ఇది 31% తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.

# ఏపీ ఎస్సీఈఆర్టీలో టీచింగ్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల..

### దరఖాస్తుకు వారం రోజులే ఛాన్స్

**ఆంధ్రప్రదేశ్ SCERT బోర్డు టీచింగ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు అక్టోబర్ 25వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రొఫెసర్, లెక్చరర్, కో ఆర్డినేటర్ పోస్టులను ఈ ప్రకటన కింద భర్తీ చేయనున్నారు..**




**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎస్సీఈఆర్టీ)లో టీచర్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదలైంది. అయితే ఈ పోస్టులన్నింటినీ డిప్యుటేషన్‌పై తీసుకోనున్నారు. ఆసక్తి కలిగిన బోధన సిబ్బంది నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ బుధవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విజయరామరాజు ప్రకటన విడుదల చేశారు. ప్రొఫెసర్ పోస్టులు 9, లెక్చరర్ పోస్టులు 20 ఉన్నాయి. వీటితోపాటు కోఆర్డినేటర్లు పోస్టులు ఐదు వరకు ఉన్నాయి. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారు అక్టోబర్ 25వ తేదీలోపు ఆన్‌లైన్ విధానంలో సమర్పించాలని సూచించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన దరఖాస్తులను అక్టోబర్ 28వ తేదీ నుంచి 30 వరకు పరిశీలిస్తారు. అనంతరం నవంబరు 4, 5వ తేదీల్లో సిబ్బందికి ఇంటర్వ్యూలు నిర్వహించి, తుది ఎంపికలు చేస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఈ ఏడాది సెప్టెంబరు 28 నాటికి తప్పనిసరిగా 15 ఏళ్ల బోధన అనుభవం ఉండాలి. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్నవారికి, ఎంఫిల్, పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యం ఉంటుంది.

**అక్టోబర్18న యూజీసీ నెట్ ఫలితాలు.. అధికారిక ప్రకటన విడుదల...** యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్- నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ జూన్ 2024 (యూజీసీ- నెట్) ఫలితాల విడుదల తేదీ వచ్చేసింది. అక్టోబర్ 18న యూజీసీ నెట్ ఫలితాలు విడుదల చేయనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఫలితాల వెల్లడి విషయాన్ని ప్రకటించింది. దేశ వ్యాప్తంగా ఆగస్టు 21, 22, 23, 27, 28, 29, 30, సెప్టెంబర్ 2, 3, 4 తేదీల్లో మొత్తం 83 సబ్జెక్టులకు యూజీసీ నెట్ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా దాదాపు 9లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. జూనియర్ రిసెర్చి ఫెలోషిప్ పొందేందుకు, యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు పోటీపడేందుకు యూజీసీ నెట్ అర్హత ఉపయోగపడుతుంది. కాగా జూన్ 18వ తేదీన మొత్తం 1,200 కేంద్రాలలో పెన్ను, పేపర్ విధానంలో ఈ పరీక్ష నిర్వహించగా.. పరీక్ష జరిగిన 24 గంటల్లోపే పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో కేంద్ర విద్యాశాఖ ఈ పరీక్షను రద్దు చేసింది. డార్క్ నెట్‌లో యూజీపీ నెట్‌కు సంబంధించిన క్వశ్చన్ పేపర్లు ప్రత్యక్షమవడం ప్రతి ఒక్కరినీ షాక్‌కు గురిచేసింది. దీంతో నెట్ పరీక్షను యూజీసీ రద్దు చేసి, మళ్లీ నిర్వహించేందుకు కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈసారి ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహించింది. ఈ ఫలితాలు రేపు విడుదలకానున్నాయి.

## తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో
# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**వింజమూరు అక్టోబర్ 17సూర్య న్యూస్** వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ అన్ని



మండలాల తెలుగుదేశం నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూల రామాయణ రచయిత మహా గాయత్రి వరప్రసాధితుడు వ్యాకరణ చందస్సు కారకుడు, సర్వ ప్రజానీకానికి మార్గదర్శకుడు వాల్మీకి ని స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృతమని, మహర్షి వాల్మీకి మానవాళి జీవనశైలి గురించి ఎన్నో సంవత్సరాల క్రితమే రామాయణం ద్వారా తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల బోయ కమ్యూనిటీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో అన్న క్యాంటీన్ ద్వారా
# పేదల ఆకలి తీరుస్తున్న కాకర్ల



**వింజమూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్** మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గము లోని వింజమూరు మండల కేంద్ర ములో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజల ఆకలిని తీరుస్తుంది. ఈరోజు (381వ రోజు)అన్న క్యాంటీన్ ద్వారా 450 మంది పేద ప్రజలు తమ ఆకలిని తీర్చుకున్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**దేవనకొండ అక్టోబర్ 17సూర్య న్యూస్** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో వాల్మీకి రాఘవేంద్ర ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలుఘనంగా నిర్వహించారు. అనంతరం



వారు మాట్లాడుతూ వాల్మీకి మహా పుణ్య కవి రామా యణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడు వాల్మీకి జీవితం ఎంతో విశాలమైనది. అని వారు అన్నారు. వాల్మీకి బోయల ఆరాధ్య దైవం రామాయణం మహాకావ్య రచిత మహర్షి వాల్మీకి జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేస్తూ అన్ని జిల్లాలలో వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ ఆదేశాలు జారీ చేయడంతో వాల్మీకి మహర్షికి పూలమాలలు వేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామంలో సర్పంచ్ అరుణ్ కుమార్,ఎంపిటిసి నామాల శీను, మాజీ ఎంపిటిసి ఈరన్న,వీరన్న,రామ నాయుడు, వి సి మాదన్న, బి నాగరాజు, వీ.టి దొడ్డప్ప,బోయ నాగప్ప కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**దేవనకొండ అక్టోబర్ 17సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా







చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా నూతన సిసి రోడ్ల నిర్మాణానికి 5 లక్షల రూపాయల రోడ్ల పనులు గురువారం రోజున కరిడికొండ గ్రామంలోని ఎస్సీ కాలనీ లో భూమి పూజ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి నాయకులు చేశారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీడీవో, యు ఆర్ డి, వివిధ శాఖల అధికారులు కరిడికొండ గ్రామ సర్పంచ్ మరియు జనసేన నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుంతీ దేవి అమ్మ వారు
# మహోత్సవాలు

**దేవరపల్లి అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల పరిధిలోని యర్నగూడెం గ్రామంలో గురువారం నాడు ఘనంగా నిర్వహిస్తున్న కుంతి దేవి అమ్మవారు మహోత్సవాలు ముగింపు సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు గ్రామ పెద్దలు దుగ్గిరాల





రత్నాజి చౌదరి, జనసేన పార్టీ ఇంచార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మండల జనసేన పార్టీ అధ్యక్షులు కాట్నం గణేష్ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు నరేంద్ర ముఖ్య అతిథిలుగా పాల్గొనడం జరిగింది. కుంతీ దేవి అమ్మవారిని ఊరేగించుటకు ముందుగా ముఖ్య అతిథులు మరియు కమిటీ సభ్యులు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి అమ్మ దీవెనలు స్వీకరించి ఊరేగింపును ప్రారంభించినారు. కుంతీ దేవి అమ్మ వారి అనుగ్రహం గ్రామం మీద ఉండాలని భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ పండుగ విజయవంతం కావాలని అందరూ ఆశీర్వదించారు. అమ్మ వారి గుడి దాతలయిన దుగ్గిరాల రత్నాజి చౌదరి భక్తుల కోరిక మేరకు మరలా గుడి చుట్టూ ఐరన్ ఫెన్సింగ్ చేయిస్తానని వాగ్దానం చేశారు. ఇంచార్జీ సువర్ణరాజు మాట్లాడుతూ దళితులంత సమైక్యంగా ఉంటూ చదువులు ఉద్యోగాలతో పాటు సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేసుకుంటూ భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండాలని మరియు అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చుటలో అందరూ కలిసి ముందుకు వెళ్ళాలని దళిత సమాజాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన సేన పార్టీ నాయకులు కరుణాకర్, బల్లా రాము, బద్రి, రమణ, రవీంద్ర మరియు నాగార్జున, శ్రీను, కొండల రావు, చంద్రరావు, ఏడుకొండలు, రాంబాబు, జనసేన అభిమానులు అంబేద్కర్ యూత్ మరియు దళిత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు 35వ వర్ధంతి వేడుకలు

**వ్యవసాయ కూలీ నుండి కానిస్టేబుల్ గా ఎదిగిన వెంకటేశ్వర్లు..కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి: సర్పంచ్ అరుణ్ కుమార్**

**దేవనకొండ అక్టోబర్ 17 సూర్య న్యూస్:** కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని 35వ వర్ధంతి వేడుకలు తెర్నేకల్ గ్రామం లో సర్పంచ్ అరుణ్ కుమార్ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అరుణకుమార్, ఎంపీటీసీ నామాల శీను, సగర సంగం పెద్దలు కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పెద్ద ఎత్తున నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా దేవనకొండ మండలం తెర్నేకల్లు గ్రామంలోని నిరుపేద బతకన్న, మాదక్క దంపతుల కుమారుడు వెంకటేశ్వర్లు 1965 లో జన్మించారని, బాల్యం నుండి విద్యాభ్యాసం అంతా కూడా తెర్నేకల్లోనే చదివారని అన్నారు. 1980లో ఎస్.ఎస్.సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెర్నేకల్ లో చదివి ఆ తరువాత తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలిచారన్నారు. కొన్ని







రోజులకు 1987 సంవత్సరం పోలీసు డిపార్ట్మెంట్లో సివిల్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయ్యి తదుపరి ట్రైనింగ్ నిమిత్తం విజయనగరం వెళ్లారు. 1988వ సంవత్సరం వరంగల్ జిల్లా నార్లాపూర్ పోలీస్ స్టేషన్ నందు డ్యూటీ చేశారు. అనంతరం 1989 అక్టోబర్ 17న నార్లాపూర్ అడవుల కాలువపల్లి మధ్యలో నక్సలైట్లు మరియు పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో వెంకటేశ్వర్లు మృతి చెందారని ఆయన జీవిత వృత్తాంతాన్ని తెలిపారు. పోలీసు వ్యవస్థలో తన వృత్తి పట్ల నియమ నిబంధనతో పనిచేస్తూ తుదకు వృత్తిలో ప్రాణాలర్పించి స్వర్గస్తుల య్యారని అన్నారు. ఆయన వృత్తి పట్లనే కాకుండా కుటుంబం పట్ల కూడా ఎంతో వినయంగా ఉండే వారిని ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు, యువతి యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో
# నడుచుకుందాం

**ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**


**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 17 సూర్య న్యూస్** వాల్మీకి మహర్షి అడుగుజాడల్లో వాల్మీకులంతా కలిసికట్టుగా నడుచుకుందామని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పేర్కొన్నారు.



గురువారం మండల కేంద్ర మైన చిప్పగిరి లో వాల్మీకి విగ్రహానికి మండల కన్వీనర్ దేగులపాడు జూటూరు మార య్య ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి రచించిన రామాయణం తదితరు అంశాలను గుర్తు చేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేంతవరకు వాల్మీకు లు పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఒక్క రాష్ట్రం కర్ణాటకలో వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని ఆంధ్రప్రదేశ్లో కూడా వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలన్నారు. అనంతరం చింతకుం ట తదితరగ్రామంలో వాల్మీకి విగ్రహాణం కు ప్రత్యేక పూజలు చేస్తున్నట్లు విరుపాక్షి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నగేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున, లోకనాథ్, ఉప సర్పంచ్ పెద్దపెద్దయ్య, పెద్దయ్య, లాల్ స్వామి, ధనంజయ, శ్రీరాములు, తో పాటు తదితర వాల్మీకి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**మహానంది అక్టోబర్ 17 సూర్యు న్యూస్** మండల పరిధిలో ని పుట్టుపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల



తహసిల్దార్ పి రమాదేవి పాల్గొని మహర్షి వాల్మీకి చిత్ర పటా నికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వాల్మీకి రచించిన రామాయణం ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. స్థానిక టిడిపి నాయకుడు వాల్మీకి రామచంద్రుడు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బుక్కాపురం గ్రామ విఆర్ఓ అక్బర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్ , 20వ శతాబ్దము ఉత్తమ సేవా అవార్డు గ్రహీత గద్వాల రామకృష్ణ మండల టిడిపి నాయకులు గడ్డం నాగ పుల్లయ్య కంచర్ల శివశంకర్ గుద్దేటి నాగరాజు సుంకులయ్య పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక స్థలాన్ని చూసిన
# అధికారులు ప్రజలు

**పామిడి అక్టోబర్ 17 సూర్య న్యూస్** పట్టణంలో గత కొన్ని సంవత్సరాల నుంచి స్మశాన వాటిక కబ్జా చేసిన సంగతి తెలుసుకొని గతం ఆర్ఆర్ రమేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు స్పందించిన స్మశాన వాటిక స్థలం ఇక్కడ



అన్యాక్రింతమైనదో ప్రజలు అధికారులు వెళ్లి పరిశీలించారు. అనంతరం అధికారికి తెదేపా నాయకులు తెలియజేసి ఇక్కడ స్మశాన వాటిక ఉంటే ఊర్లో ప్రజలందరికీ ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలియజేశారు స్పందించిన అధికారి పై అధికారులకు కచ్చితంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా తెలియజేస్తానని అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి మోహన్ కృష్ణ,హమాలి గోపాల్,పటేల్ శ్రీనాథ్ రెడ్డి,వెంకటరామిరెడ్డి,చాకలి సుంకన్న, పత్రా శ్రీనివాసులు,చితంబరి, దాసరి శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు
# హర్షదాయకం : సింహాద్రి కనకాచారి

**విజయవాడ అక్టోబర్ 17 సూర్య న్యూస్** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి,మాజీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సింహాద్రి




కనకాచారి మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీలో భాగంగా చంద్రబాబు స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తద్వారా స్వర్ణకారులు ఆర్థికంగా ఎదుగుదలకు సహకరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, అలాగే విశ్వకర్మ జయంతి కూడా అధికారికంగా జరుపుతామని హామీ ఇవ్వటం జరిగిందని, ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఈరోజు స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షదాయకం అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడంగానే సెప్టెంబర్ 17న విశ్వకర్మ జయంతి కూడా అధికారికం గా జరపడం జరిగిందని, దీనిపై విశ్వబ్రాహ్మణులు అందరూ హర్షం వ్యక్తం చేశారు అన్నారు. జగన్ రెడ్డి హయాంలో కుల కార్పోరేషన్లను నిర్వీర్యం అయిపోయాయని, విశ్వబ్రాహ్మణులు, స్వర్ణకారులు ఆర్థికంగా దెబ్బతిన్నారన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటినుండి నాలుగు నెలలుగా అభివృద్ధి, సంక్షేమపై దృష్టి పెట్టారని, బిసి కులాలను ఆర్థికంగా ఆదుకోవడంలో చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని, దానికి నిదర్శనం స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడం, విశ్వకర్మ జయంతిని అధికారికంగా జరపడం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకుంటుందని, బీసీలలో ఉన్న అన్ని కులాల వారికి న్యాయం జరుగుతుందని, ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందుతాయని, ఆశాభావం వ్యక్తం చేశారు.

# సిమెంటు రోడ్ల తోనే పల్లె ప్రగతి సాధ్యం

**టిడిపి యువ నాయకులు మేకల రామాంజనేయులు**

**రాయలసీమ కోఆర్డినేటర్ అక్టోబర్ 17 సూర్యన్యూస్** గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణాలతోనే పల్లె ప్రగతి సాధ్యమని దౌల్తాపురం టిడిపి యువ నాయకులు మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం చిప్పగిరి మండలంలోని దౌల్తాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ దేవమ్మ అధ్యక్షతన అధ్యక్షతన ఎంపీడీవో అల్లా ప్రకాష్, ఏపీవో జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సిసి రోడ్లకు భూమి పూజ ఈ సందర్భంగా దౌల్తాపురం టిడిపి యువ నాయకుడు మేకల రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని కొనియాడారు. ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాల మేరకు దౌల్తాపురం గ్రామంలో 10 లక్షల సిసి రోడ్డు నిర్మాణాలకు అధికారులతో కలిసి భూమి పూజ





చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెద్ద సేకన్న,తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం రామాంజనేయులు, ఎం రాజశేఖర్, కృష్ణారెడ్డి ,ఎం,నీలకంఠ ,కే ప్రభాకర్ ,సి చెరువు హరి, ఎం ఆంజనేయులు, ఎం గోవర్ధన్ ,ఎం విజయ్, పల్లి నెట్టికంటయ్య, బుల్లెని నెట్టికంటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, సచివాలయం పంచాయతీ కార్యదర్శి సుధీర్, వీఆర్వో పెద్దన్న,సిబ్బంది , అధికారులు, గ్రామంలో ప్రజలు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 18 అక్టోబర్, 2024

## మండల వ్యాప్తంగా ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**గోనెగండ్ల అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. మెయిన్ బజార్లో హనుమంతురాయగుడి ఆలయం నుండి





వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగిస్తూ వాల్మీకి గుడి దగ్గరికి ర్యాలీ చేపట్టారు వాల్మీకి మండల నాయ కులు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషవుతారని లోకానికి చాటి చెప్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు.

**గంజిల్లాలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు:–** మండల పరిధిలోని గంజాహల్లి గ్రామంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వాల్మీకి నేత వీరనాయుడు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి పవిత్రమైన రామాయణం రచించి మహాకవి అని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషవుతారని లోకాన్ని చెప్పిన మహాపురుషుడు వాల్మీకిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాముడు రంగారెడ్డి పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ మాజీ సర్పంచ్ శ్రీనివాసులు తోలు వీరన్న వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

**కైరవాడి లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు:–** మండల పరిధిలోని కైరవాడి గ్రామంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు .వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని వాల్మీకి తమ జీవిత కాలంలో పాప పుణ్య కర్మలను ప్రక్షాళన చేశాడు. అనంతరం రంగస్వామి, శ్రీనివాసులు మాట్లాడుతూ తను రాసిన రామాయణం ఇతి హాసం మానవుడు రచించిన తొలి గ్రంథం చారిత్రక పురుషుడైన రఘురాముల గురించి సమకాలము గురించి చెప్పడమే కాకుండా ఆనాటి భౌగోళిక విషయాలను క్రోడీకరించాడు.

## తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**దేవనకొండ అక్టోబర్ 17 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మికీ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లోకేశ్వరరావు మాట్లాడుతూ వాల్మికీ మహర్షి రచించిన రామాయణం మరియు ఆయన ధర్మ, సత్య, సమాజ సేవకు చేసిన గణనీయమైన సేవలను గుర్తు చేశారు. వాల్మికీ మహర్షి జీవిత మార్గదర్శకాలను మనం అనుసరించాలని, ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సుదర్శనం, ఆర్ఎస్ డిటి బేగం ఆర్ ఐ లు వెంకటేశ్వర్లు, విజయభాస్కర్ మండల సర్వేయర్ మేఘ శ్యామ్ శర్మ వీఆర్వో గ్రేడ్ –2 సంఘం జిల్లా అధ్యక్షుడు ఆనంద్ కుమార్ వీఆర్వోలు, వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షికి ఘన నివాళులు

**పాడేరు అక్టోబర్ 17 సూర్య న్యూస్:** ఆధ్యాత్మిక జ్ఞాని, తాత్వికుడు మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని



కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం వాల్మీకి మహర్షి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, డిఆర్ఓ బి. పద్మావతి పూలమల్లలు వేసి నివాళులర్పించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఐటిడిఏపిఓ, వి.అభిషేక్ , సహాయ ప్రాజెక్ట్ అధికారులు వి.ఎస్ ప్రభాకర్ రావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డి.వి.ఆర్.ఎం రాజు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. మానవ జీవితానికి అనువైన విధంగా వాల్మీకి రామాయణాన్ని రచించి ఎన్నో విషయాలపై మహత్తర సందేశాన్ని అందించారని గుర్తు చేశారు. కారణ జన్మడిగా నిలిచిన ఆయన రామాయణం నిలిచినంత కాలం ప్రజల హృదయాల్లో చిర స్థాయిగా జీవించే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు, ఐటీడీఏ అకౌంట్ అధికారి శ్రీనివాస్ కుమార్, ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎంప్లాయిస్ గ్రీవెన్స్



**పాడేరు అక్టోబర్ 17సూర్య న్యూస్:** నేడు (18వ తేదీ శుక్రవారం) సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎంప్లాయిస్ కోసం ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇకనుండి ప్రతి మూడవ శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉద్యోగుల కోసం గ్రీవెన్స్ నిర్వహిస్తామని, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బంది అధికారులు ఈ గ్రీవెన్స్ లో పాల్గొని వారి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఆరోజు ఉదయం యధావిధిగా మీకోసం కార్యక్రమం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహిస్తామని కలెక్టర్ వివరించారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటీలు పట్టివేత

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్** తెలంగాణ రాష్ట్రం మదుపల్లి గ్రామం నుంచి ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామానికి అక్రమంగా



తరలిస్తున్న 110 క్వాటర్ బాటిలను పోలీస్ లు పట్టుకున్న పెనుగంచిప్రోలు ఎస్ఐ అర్జున్ అనిగండ్లపాడు గ్రామానికి చెందిన ఆత్మకూరు నాగేంద్ర కుమార్ తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మదుపల్లి గ్రామం నుంచి అక్రమంగా తరలిస్తున్న 110 క్వార్టర్ బాటిలను పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటినా..

# ఆ ఊర్లకు రోడ్డు వేయలేదు..!

**రోడ్డు సరిగా లేక విద్య...వైద్యం...రవాణా అంతంత మాత్రమే ...పి ఎం జి ఎస్ వై పథకం కింద రోడ్డు వేయాలని గ్రామస్తుల వినతి ...పట్టించుకోని అధికారులు...నాయకులు..!**

**పల్లె పండుగలో అయినా వారి ఆశ తీరేనా...ఆ గ్రామాలకు రోడ్డు వచ్చేనా...?...నాగరకన్వి...హెున్నూరు..హెున్నూరుకొట్టాల గ్రామస్తుల ఎదురుచూపు**

**హొళగుంద అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామీణ








ప్రాంతాలకు మహర్దశ పట్టనుంది. అయితే ఆ మహర్దశ తమ గ్రామాలకు ఎప్పుడు పడుతుందా..అని మండలంలోని నాగరకన్వి... హెున్నూరు...హెున్నూరు కొట్టాల (క్యాంపు) ప్రజలు ఎంతో ఆశతో ఎదురుచూస్తు న్నారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటిపోయినా తాతలు,తండ్రుల కాలం గడచిపోయినా ఎవరు కూడా ఈ గ్రామాలకు ఎర్ర బస్సు వచ్చింది చూడలేదని అసలు రోడ్డే లేకపోతే ఎర్ర బస్సుపై ఆశలు ఇంకెక్కడివని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. హొళగుంద మండలంలో మారుమూల గ్రామీణ ప్రాంతం అయినా నాగరకన్వి గ్రామం మండల కేంద్రానికి ఆరు కిలోమీటర్ల దూరంలో హెున్నూరు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో..హెున్నూరు కొట్టాల గ్రామం ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. ఈ గ్రామాలకు పేరుకే రోడ్డు ఉన్నప్పటికీ...ఆ రోడ్డుపై ప్రయాణం చేయడం ఎంతో కష్టమని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామంలో ఎవరికైనా హార్ట్ ఎటాక్ వచ్చిన...పాములాంటి విష పురుగులు కొరికిన.. గర్భిణీ స్త్రీలకు.. చిన్నపిల్లలకు అత్యవసరం అయినా వారు ప్రాణాలపై ఆశలు వదులుకోవాల్సిందేనని... అలాగే రోడ్డు లేక...రవాణా వ్యవస్థ లేక గ్రామంలో ఉన్న పాఠశాలలో 5వ తరగతి వరకు చదివిన విద్యార్థులు కిలోమీటర్ల కొద్ది దూరం నడిచి పోలేక..ప్రత్యేకించి ఆడపిల్లలకు రక్షణ కరువైన ఈ కాలంలో






విద్యార్థులు తమ చదువును అర్ధంతరంగానే ఆపేస్తున్నారు. అదేవిధంగా రైతులు రోడ్డు లేక మోకాలులోకి గుంతల్లో మట్టిరోడ్లో తమ పంటలను బయటి మార్కెట్ కు తరలించడానికి నానా అవస్థలు పడుతుండగా... మార్కెట్...ఇతర అవసరాల కోసం ఆయా గ్రామాల నుంచి బస్సుల కోసం రోడ్డుకు నడిచి రావాల్సిన పరిస్థితులు ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా అవస్థలు పడుతూనే..ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని ఎదురు చూస్తూనే ఉన్న ఈ గ్రామాల ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయమని గ్రామ సభల్లో.. స్పందన కార్యక్రమంలో ఇచ్చిన వినతులు బుట్ట దాఖలు అయ్యాయే తప్ప ఉన్న రోడ్డు కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోలేదు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన స్కీమ్ కింద గ్రామీణ ప్రాంతాలను ప్రధాన రోడ్డుకు అనుసంధానించేలా రోడ్లు వేస్తుంటే మారుమూల గ్రామీణ ప్రాంతమైన ఈ గ్రామాలకు అధికారులు...ప్రజా ప్రతినిధులు రోడ్డు వెయ్యాలన్న ఆలోచన చేయకపోవడం శోచనీయం ప్రస్తుతం పల్లె పండుగ పేరుతో పల్లెల్లో ప్రజల అవసరాలు తీర్చేలా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంపై ఈ గ్రామాల ప్రజలు ఎంతో ఆశను పెట్టుకున్నారు. పల్లెల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో అయినా తమ గ్రామానికి రోడ్డు రాకపోతుందా అని ఎదురుచూస్తున్నారు. వారి ఆశలు నిజం చేస్తూ పల్లె పండుగ కార్యక్రమంలో హొళగుంద నుండి హెున్నూరు కొట్టాల వరకు తెక్కలకోట రోడ్డుకు అధికారుల భూమి పూజ చేయడంతో ఎంతో సంబరపడ్డారు. అయితే వారు సంబరపడిన మురుసటిరోజే ఆ రోడ్డును జిల్లా ఉన్నతాధికారులు రద్దు చేశారని సమాచారం అందడంతో గ్రామస్తులు హతాసులయ్యారు. తమ గ్రామం పై అధికారులకు ఎందుకు అంత చిన్న చూపు అని ప్రశ్నిస్తూ ఈసారి రోడ్డు వేయకపోతే రోడ్డు ఎక్కుతామని అంటున్నారు. మరి భూమి పూజ చేసిన రోడ్డును అధికారులు రద్దు చేస్తారా వేస్తారా వేచి చూడాలి మరి..!

## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**సోమందేపల్లి అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల కేంద్రంలో గురువారం వాల్మికి జయంతి ఘనంగ జరిగింది. ఈ సందర్భంగ వాల్మికి సర్కిల్ లో ఉన్న వాల్మికి విగ్రహనికి ప్రత్యేక



పూజలు చేశారు. శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండ్లి హనుమంతు, డివి ఆంజనేయూలు,నీరుగంటి చంద్రా, నిరుగంటి నరసింహమూర్తి, పెద్దకోడి పల్లినరసింహ, మురళి,నరిగప్ప గారి రామాంజనేయులు, వెంకటేశులు, గోవిందు, పెద్ద కోడిపల్లి నాగప్ప, బోయ నారాయణస్వామి,ఈ సందర్భంగ రామాయాణాన్ని రచించిన వాల్మికి జయంతినీ ఘనంగ జరుకుంటున్నాం,వాల్మికి జయంతిని రాష్ట్ర పండుగ గ ప్రకటించిన సియం చంద్రబాబునాయుడుకు ధన్యవాదాలు తెలిపారు బోయ కులస్థులు,ఈ కార్యక్రమంలో మోహన,మద్దిలేటి,ట్రాక్టర్ శ్రీరాములు,చెన్నాపురం అంజి,రామాంజీ,పూజారీ మురళి,బోయ అశోక్,బోయ కులస్థులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమం


**అనంతగిరి అక్టోబర్ 17సూర్య న్యూస్** మండలంలోని కొండిబ పంచాయతీ ప్రాథమిక



పాఠశాలలో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు నరాజి మల్లేశ్వ రరావు ఆహార పదార్థాల ప్రదర్శనతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. 1945లో యునైటెడ్ నేష న్స్ FAO స్థాపన తేదీని గుర్తించేందుకు అక్టోబర్ 16న ఈ అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు మరియు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలు

**మహానంది అక్టోబర్ 17 సూర్య న్యూస్** వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం రోజు మహానంది గ్రామ సచివాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మహా పుణ్య కవి



రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి కారణజన్ముడు వాల్మీకి జీవితం ఎంతో విలక్షణమైనదని వాల్మీకి తమ జీవిత కాలంలో పాప పుణ్య కర్మలను ప్రక్షాళన చేశాడు. తను రాసిన రామాయణం ఇతిహాసం మానవుడు రచించిన తొలి గ్రంథం చారిత్రక పురుషుడైన రఘురాముల గురించి సమకాలము గురించి చెప్పడమే కాకుండా ఆనాటి భౌగోళిక విషయాలను క్రోడీకరించాడు సీతారాముల జీవితం రామాయణంగా ప్రసిద్ధి చెందింది హిందూ ధర్మాల చరిత్ర సాంస్కృతిక నడవడిక నమ్మకములు ఆచారంలపై అనితరమైన ప్రభావం కలిగియున్నది. వాల్మీకి గొప్ప మహర్షి తపశాలి ఈయన రచించిన వాల్మీకి రామాయణాన్ని భారతీయులు ప్రమాణికంగా తీసుకుంటారు. రామాయణంలో ఉత్తరాఖండ్లో మనకు వాల్మీకి శ్రీనివాస్ జీవితం గురించి తెలుస్తుంది. భారతీయ వాఙ్మయము లో రామాయణ ము ఆదిత్యాముగాను దాన్ని సంస్కృతంలో రచించిన వాల్మీకి మహాముని అధిక విధాలు సుప్రసిద్ధము అని భారతీయ భాషను ఉండలు అనే ప్రాంతము నందు ఈ రామాయణ కావ్యం ఎంతో ఆదరణీయము పూజ్యనీయము అని మహర్షి వాల్మీకి మహర్షి గురించి ఎంతో గొప్పగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టాల శ్రీను ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గని, రంగ స్వామి పాల్గొన్నారు. వాల్మీకి సంఘ నాయకులు చల్లా శ్రీనివాసులు,శంకర్, మద్దిలేటి, రాము, నరసింహ,సుంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## జాతి కి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







**కర్నూలు అక్టోబర్ 17 సూర్య న్యూస్**

రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. గురువారం ఉదయం మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా గౌరీ గోపాల్ హాస్పిటల్ సర్కిల్ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుణ్య భూమి, కర్మ భూమి మన భారత దేశమని రామాయణం మన పూజ్య గ్రంథమని అలాంటి గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు. వాల్మీకి మహర్షి రామాయణంలో దాదాపు ఇరబై నాలుగు వేల శ్లోకాలు రాశారని, తన చుట్టూ పుట్ట పెరిగినా తన దీక్షను, తపస్సును విడువకుండా పూర్తి చేసిన మహానుభావుడు అందుకే వారు వాల్మీకి మహర్షి అయ్యారని తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆచరిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ ముంతాజ్, వాల్మీకి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తలారి కృష్ణమ నాయుడు, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బీసీ మద్దిలేటి, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకట లక్ష్మమ్మ,వాల్మీకి బోయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు కుబేర స్వామి, కురువ, మాదాసు కురువ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామకుమార్,బీసీ వెల్ఫేర్ జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు,బీసీ సంఘాల నాయకులు సత్రం రామకృష్ణ, బేతం కృష్ణుడు, సందడి మహేష్, ఈపూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఘణంగా కొమురం భీం వర్ధంతి వేడుకలు

**మహబూబాబాద్ అక్టోబర్ 17 సూర్య న్యూస్:** గంధంపల్లి, కొత్తపేట గ్రామ పంచాయతీ పరిధిలో కొమరం భీం 84వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఆదివాసి కుల పెద్దలు



వీసం రామ్మూర్తి,కుల పటేల్ వట్టం వెంకటేష్, మిస్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ కొమరం భీమ్ జెల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసులు ఐక్యం చేసి పోరాటం చేసిన మహనీయుడని అయన ఆశయాలు మనందరికి ఆదర్శ ప్రాయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రావూరి రామచంద్రయ్య,కారు పోతుల రామ్మూర్తి,బొమ్మగంటి రాంబాబు,చల్ల సురేష్, బోడ సాయి, దాసరి వీరభద్రం,మెస్సు రామయ్య,పోలయిన నాగేశ్వరరావు,కొట్టం వీరస్వామి,కుంజ వెంకటేష్,తాటి సారయ్య, వాసం,బాయ్అమ్మ, ఈసాల స్వరూప, గట్టు శీను, నునం రామయ్య, పసుపులేటి సతీష్, పుల్లూరి బాలరాజు ఈసం రాజు, పులసం రమేష్, దారం విరెంకుల్ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం ఎకరానికి 50వేలు అందించాలి - సిపిఐ



**హొళగుంద అక్టోబర్ 17సూర్య న్యూస్:** మండలంలో నష్టపోయిన పత్తి పంటను పరిశీలించిన సిపిఐ నాయకులు గురువారం సిపిఐ మండల కార్యదర్శి బీ.మారెప్ప రైతు సంఘం మండల కార్యదర్శి కృష్ణయ్య మాట్లాడుతూ హొళగుంద గ్రామానికి చెందిన చాకలి గోవిందు అనే రైతు వర్షాలు సరిగ్గా లేక పంట చేతికందే సమయంలో వర్షాలు వచ్చి నష్టం చేశాయని ఎకరానికి దాదాపు 30 వేల రూపాయలు ఖర్చు పెట్టామని ఎకరానికి 5 కింటలు పత్తి వచ్చిందని వెంటనే రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించక పోతే ఆధోని సబ్ కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా ధర్నా చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతులు సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) ని మర్యాదపూర్వకంగా కలిసిన

## జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుగా నియమించబడిన ఉదయభాను కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్(చిన్ని) సిఎం చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యములో జిల్లా మరియు విజయవాడ



నగర అభివృద్ధి జరగాలని ఆకాంక్షించిన నేతలు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ లోకసభ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) ని విజయవాడలోని వారి కార్యాలయం నందు జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిసి దుస్సలువాతో వారిని సత్కరించారు. అనంతరం ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులుగా నియమించబడిన ఉదయభాను కి శుభాకాంక్షలు తెలియజేసి వారిని సత్కరించారు.ఈ సందర్భంగా లోకసభ సభ్యులు కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ జిల్లా జనసేన అధ్యక్షులుగా సామినేని ఉదయభాను ని ప్రకటించడం ఎంతో సంతోషమని ఉదయభాను ఎన్నో సంవత్సరములనుండి జిల్లా ప్రజలతో అనుబంధం ఉందని వీరి రాక తో కూటమి జిల్లాలో మరింత బలపడుతుందని మూడు పార్టీలు కలిసి పనిచేయాలని చంద్రబాబు నాయుడు సారధ్యములో రాజధాని ప్రాంతములో ఉన్న జిల్లాను మరియు విజయవాడ నగర అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని కూటమి ప్రభుత్వ అంతిమ లక్ష్యం ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి అని తెలిపారు. సామినేని ఉదయభాను మాట్లాడుతూ జిల్లా జనసేన పార్టీ బాధ్యతలు అప్ప చెప్పినందుకు జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలియచేస్తున్ననని, టిడిపి జనసేన బిజెపి కూటమి పార్టీలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో జనసేన పార్టీ ని బలోపేతం చేస్తానని ఉదయభాను అన్నారు. గౌరవ సిఎం చంద్రబాబు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యములో కూటమి ప్రభుత్వం వల్లనే ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ప్రభుత్వ పధకములు మరే ఇతర ప్రజా సమస్యలను కూటమి లో ఉన్న టిడిపి జనసేన మరియు బిజెపి పార్టీలు సమన్వయం చేసుకొని వాటిని సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని కేశినేని శివనాథ్(చిన్ని) ని కోరారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల పవన్ కళ్యాణ్ సారధ్యములో ప్రతి పల్లెలో అభివృద్ధి పనులు వేగంగా మొదలయ్యాయని, దేశములో ఎక్కడ లేని విధముగా ఒకేసారి రూ.4500 కోట్లతో రాష్ట్రములోని 13326 పంచాయితీలలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యాయని తెలియజేశారు. ఈ కార్యక్రమములో విజయవాడ నగర జనసేన నాయకులు వక్కల గాంధీ, బడిత శంకర్ మరియు నూజివీడు నాయకులు ముత్యాల కామేష్ మరియు ఇతర విజయవాడ నగర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధి పల్లె పండగ కార్యక్రమం యొక్క లక్ష్యం

**కణితి మధు తెలుగుదేశం పార్టీ**

**ఎటపాక మండల ఎస్టీసెల్ అధ్యక్షులు**

**ఎటపాక అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** మండలం లక్ష్మీపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు మరియు ఉప మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్




రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ల ఆదేశాల మేరకు పల్లె పండుగ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా కణితి మధు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి పల్లె పండగ కార్యక్రమం యొక్క లక్ష్య%శీ% మని పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి కీ శ్రీకారం చుట్టబోతుందని లక్ష్మీపురం పంచాయతీలో 2024 -2025 సంవత్సరానికి గాను సుమారు 75 లక్షలు వ్యయంతో లక్ష్మీపురం పంచాయతీలో పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షులు మొలసతీష్. సర్పంచ్ సరోజినీ. సెక్రెటరీ కిరణ్ నాయుడు . సచివాలయ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ దాసు లక్ష్మి. తెలుగుదేశం పార్టీ నాయకులు వాస%శీ% శెట్టి రామకృష్ణ.రైతులు గ్రామస్తులు బూర శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**మంత్రాలయం అక్టోబర్17 సూర్య న్యూస్** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంత్రాలయంలో వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పించిన రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు, మంత్రాలయం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ బి లక్ష్మన్న వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా వాల్మీకి సోదర సోదరీమణులు అందరూ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలా జరుపుకోవాలి అని రాష్ట్రంలోని వాల్మీకి సోదర సోదరీమణుల అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వాల్మీకి మహర్షిని ప్రార్థించుకున్నాను అని లక్ష్మణ తెలిపారు. మేము గత 35 సంవత్సరాల క్రితం వాల్మీకి సంఘాన్ని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులను చైతన్య పరుస్తూ వాల్మీకుల హక్కుల సాధన కొరకు పోరాటం చేస్తూనే ఉన్నామనిలక్ష్మణ తెలిపారు.మా వాల్మీకుల పోరాటాల ఫలితంగా వాల్మీకుల కొరకు వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే జరిపేటట్లు జీవోలు పాస్ చేయడం జరిగింది.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు ,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కే పవన్ కళ్యాణ్ క్యాబినెట్ మీటింగ్లో వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని జీవో పాస్ చేయడం జరిగిందని అన్నారు . వాల్మీకుల చిరకాల కోరిక మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులందరినీ ఎస్టీలుగా గుర్తించాలని గత 35 ఏళ్ల క్రితం నుంచి పోరాటం చేస్తున్నాము. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న





సమయంలో రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులందరిని ఎస్టీలుగా గుర్తిస్తున్నట్లుగా బిల్ పాస్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కు పంపించడం జరిగిందన్నారు . ప్రస్తుతం వాల్మీకుల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలోనూ కేంద్రంలోనూఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక ఈసారి తప్పకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ తో కలసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తో మాట్లాడి పార్లమెంట్లో బిల్ పాస్ చేయించాలని వాల్మీకులందరి తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా ఐకమత్యంతో పోరాటాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని వాల్మీకులందరూ చైతన్యవంతులై వాల్మీకి సోదర సోదరీమణులు తమ పిల్లలను బాగా చదివించాలని బి లక్ష్మన్న విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకులు చాలా వెనుకబడి ఉన్నారని ముఖ్యంగా రాయలసీమలోని 8 జిల్లాలలోని వాల్మీకులు సామాజికంగా, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉన్నారని రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలుఆదుకోవాలని, రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మన్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి బి లక్ష్మన్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించిన నాడే వాల్మీకులకు నిజమైన పండుగని అప్పటివరకు వాల్మీకుల బాగుపడవని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్రంలోని వాల్మీకులందరూ, వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేంతవరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి వచ్చి ఉద్యమాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని లక్ష్మన్న పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బివి రవిచంద్ర ,వన్నూరి, జి దుల్లయ్య, జి అనిమేష్, ఎం రామకృష్ణ, అడవిరాగు, జి సుంకప్ప, రాజోలి బీమా ,ఎం రాగు, శివరాం, హనుమంతు, అంజి, పవన్,మరియు వాల్మీకి నాయకులుపూజలో పాల్గొన్నారు.

## మద్యం షాపులను గుడి,బడి,హాస్పిటల్ వద్ద పెట్ట వద్దు

**జగ్గయ్యపేట అక్టోబర్17 సూర్యన్యూస్** మద్యం షాపులను గుడి,బడి,హాస్పిటల్ వద్ద ఏర్పాటు చేయవద్దని కోరుతూ తహశీల్దార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ అధికారులకు సీపీఐ



గురువారం వినతి పత్రాలు ఇచ్చింది.ఈ సందర్భంగా సిపిఐ జగ్గయ్యపేట నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ మాట్లాడుతూ ప్రభుత్వ మద్యం షాపులను గుడి,బడికి, హాస్పిటల్స్, ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.నియోజకవర్గంలో మద్యం షాపుల్లో మద్యం త్రాగడానికి సిట్టింగ్ ఏర్పాటు చేయవద్దని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ నిబంధనలను అమలు చేయక పోతే ప్రజా పక్షాన సమస్య పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిఐ బి గురవయ్య మాట్లాడుతూ మద్యం షాపులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుపేలాగా చర్యలు తీసుకుంటామని అన్నారు.దీనిని ఎవ్వరు వ్యతిరేకించిన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు,మెటికల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో వాల్మీకి మహర్షి జయంతి

**పత్తికొండ అక్టోబర్ 17సూర్య న్యూస్** పట్టణంలోని బాలికున్నత పాఠశాలలో మహర్షి వాల్మీకి జయంతిని ప్రధానోపాధ్యాయురాలు భ్రమరాంబ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. కార్యక్రమములో భాగంగా మొదట వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆది కవి వాల్మీకి సంస్కృత భాషలో" రామాయణం "మహా కావ్యం రాశాడు.ఈ కావ్యం మానవులకు ఆదర్శనీయం, ఆచరనీయం మరియు కల్పవృక్షం లాంటిది అని అన్నారు.ప్రతి మానవుడు ఈ కావ్యం చదివి వారిలో నైతిక విలువలను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థి రామాయణం తప్పకుండా చదవాలని తెలిపారు.ఈ సందర్భంగా వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులను పంపిణీ చేసారు.పిల్లకు బిస్కట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గిరిజన పల్లెల్లో గుడుంబా మంటలు..!

**యువత ను కబలిస్తున్న మహమ్మారి**

**రోడ్డున పడుతున్న కుటుంబాలు..మండలంలో యథేచ్ఛగా గుడుంబా అమ్మకాలు**

**రహస్య స్థావరాలలో గుడుంబా తయారీ కేంద్రాలు..గుట్టు చప్పుడు కాకుండా గ్రామాలకు తరలింపు**

**అబ్కారి శాఖ తనిఖీలు శూన్యం**

**మహబూబాబాద్ అక్టోబర్ 17 సూర్య న్యూస్:** గుడుంబా రహిత తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా వాటిని అరికట్టడం లో ఎక్కడో ఓ దగ్గర విఫలమవుతూనే ఉన్నాయి.నాటు సారా తాగి ఎన్నో కుటుంబాలు రోడ్డు పాలు కావడం,ఎంతో మంది యువత మధ్యలోనే తనువులు చాలిస్తున్న సంఘటనలు అనేకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడుంబా పై నిషేధం పై గట్టి చర్యలు చేపట్టింది.కానీ దాన్ని వ్యాపారంగా చేసుకుని బతుకుతున్నా కొందరు రహస్యంగా గుడుంబా తయారు చేస్తూ,మండల మైధాన,పట్టణ కేంద్రాలకు తరలిస్తూ ఒకుటీర పరిశ్రమగా వారి దందా కొనసాగిస్తున్నట్లు సమాచారం. బయ్యారం మండలంతో పాటు వివిధ గ్రామాల్లోకి వలస వచ్చి, స్థానికంగా పని చేస్తున్న కూలీలు ఎక్కువ డబ్బులు చెల్లించి మధ్యాన్ని కొనలేక స్థానికంగా సారా కొనుగోలు చేసి బహిరంగంగా తీసుకెళ్తుండటం చర్చనీయాంశమైంది.మద్యానికి అలవాటు పడ్డ కూలీల...







## సీఎం చిత్రపటానికి పాలతో స్వర్ణకారుల అభిషేకం

**జగ్గయ్యపేట అక్టోబర్17 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి శేషగిరిరావు (చిన్నా) ఆధ్వర్యంలో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి గురువారం పాలతో అభిషేకం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార



కార్పొరేషన్ ఏర్పాటుపై నాడు నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణ కార సంఘం ఏర్పాటు చేసినందుకు లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణకార సంఘ ప్రతినిధులు ఉపాధ్యక్షుడు బసవోజు శశి, గౌరవాధ్యక్షుడు బాజీ,జాయింట్ సెక్రటరీ అఫ్జల్, ఇతర నేతలు ప్రభాకర్ చిన్నా, ఆలూరు శశి, తుమ్మ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్దే టీడీపి లక్ష్యం:ఈరన్న గౌడ్

**ముగతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం**

**నందవరం అక్టోబర్ 17 సూర్య న్యూస్** గ్రామ అభివృద్దే తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, టీడీపి గ్రామ అధ్యక్షులు భార్గవ్ యాదవ్ అన్నారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు నందవరం మండల పరిధిలో ముగతి గ్రామ పంచాయతీలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేపట్టారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు,మినీ గోకులాలకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజలకు మంచి చేయాలని మంచి భవిష్యత్తు ఇవ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రగతికి అండగా పల్లెలకు పండుగ అన్నారు.గ్రామంలో జల జీవన్ మిషన్ కింద రూ. 30 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని అతి త్వరలోనే 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.రూ .10 లక్షలతో సిసి రోడ్డు లకు భూమి పూజ చేశారు.పల్లెపండగ- పంచాయతీ వారోత్సవాలు



జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులను విడుదల చేసిందని తెలిపారు.గత వైసిపి పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలుకు నోచుకోక అధ్వాన పరిస్థితికి చేరుకుందన్నారు.ముగతి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగ పడేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, ఏపీవో శ్రీనువాసులు, యంఇఓ సుదర్శన్ రెడ్డి,వెలుగు సిసి చెన్నమ్మ, టెక్నికల్ అసిస్టెంట్ అధికారులు గ్రామ సచివాలయ అధికారులు గ్రామ తెదేపా నాయకులు దస్తగిరి, కొండయ్య, కడబూరి, ధనుంజయ్, తాయన్నా, బాలరాజు, నాగరాజు, నరసన్న, ఈరన్న, అర్జున్ , రంగన్న, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# వాల్మీకి మహర్షి బాటలో నడుద్దాం

**బడుగు బలహీన వర్గాలకు టీడీపీ అండగా నిలుస్తుంది**

**వాల్మీకి భవన నిర్మాణానికి త్వరలోనే పనులు ప్రారంభిస్తాం**

**వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి**

**ఎమ్మిగనూరు టౌన్ అక్టోబర్ 17 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి చూపిన బాటలో నడుద్దామని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు.



వాల్మీకి జయంతిని పురస్కరిం చుకొని గురువారం ఎమ్మిగనూరు పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న వాల్మీకి భవన స్థలంలో వాల్మీకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వాల్మీకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవాళికి మార్గ నిర్దేశం అన్నారు. అధర్మం నుంచి ధర్మం, అసత్యం నుంచి సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి ఆశయమన్నారు. బడుగు బలహీన వర్గాలకు టీడీపీ పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తూ వస్తుందన్నారు. గత 40 ఏళ్లుగా నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి బీసీలకు అండగా నిలుస్తూ, మీ ఆశీస్సులతో ఐదు సార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా గెలిచారన్నారు. ఆయన తనయుడుగా తనను కూడా ప్రజల ఆశీర్వాదంతో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించడం మీరందరికి కృతజ్ఞతలు అన్నారు. గతంలో నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి వాల్మీకి భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారని గుర్తు చేశారు. ఈ స్థలంలోని ఈరోజు వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామని, 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు భవన నిర్మాణానికి 65 లక్షల నిధులు తీసుకొచ్చినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. కూటమి పాలనలో వాల్మీకి భవన నిర్మాణానికి వెనక్కి వెళ్లిన నిధులను తీసుకొచ్చి అతి త్వరలోనే వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి పనులు ప్రారంభించడం జరుగుతుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పెద్దల ఆశీస్సులతో జరిగే కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు. అన్ని మతాలను గౌరవించాలన్నదే దేశంలో ఉన్న ప్రభుత్వం, మన రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. అనంతరం విద్యార్థినిలకు పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే వాల్మీకులందరూ ఎమ్మెల్యేకు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, వాల్మీకి నాయకులు సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**రామాయణం వంటి దివ్య గ్రంధాన్ని ఈ సమాజానికి అందించిన**

# మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి

**జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి**

**కాకినాడ బ్యూరో అక్టోబర్ 17సూర్య న్యూస్** భారత ఇతిహాసాలకు సంబంధించి ఆదికావ్యంగా చెప్పుకునే రామాయణ గ్రంధాన్ని ఈ సమాజానికి అందించిన మహోన్నత



వ్యక్తి మహర్షి వాల్మీకి అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ఆదికవి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ బీసీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వాల్మీకి చిరకాలం తపస్సు ఫలితంగా స్వయం మహర్షి అయ్యారన్నారు. రామాయణం వంటి మహాకావ్యాన్ని ఈ సమాజానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఆదికవి వాల్మీకి అని ఆయన కొనియాడారు. బోయవాడైనా ఒక సాధారణ మనిషి మహా ఋషిగా మరి రామాయణం వంటి దివ్యమైన గ్రంథాన్ని రచించిచడం గొప్ప విశేషమని మహర్షి వాల్మీకి జీవిన విధానాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా కోరారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా పెద్దాపురానికి చెందిన రచయిత్రి, గాయిని బి.నాగమణి పాడిన "విశిష్ట వాల్మీకి మహర్షికి వందనం" అంటూ పాడిన పాట ఆహుతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎం.లల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కాకినాడ, పెద్దాపురం అసిస్టెంట్ బీసీ సంక్షేమ అధికారులు ఎం.సుబ్బారావు, ఎన్. రాజేశ్వరి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వెనకబడిన తరగతుల శాఖ సిబ్బంది ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ వ్యాప్తి కోసం శ్రీకృష్ణదేవ రాయలు వారి కృషి

**చరిత్రకారుడు మైనా స్వామి**

**గోరంట్ల అక్టోబర్ 17 సూర్యన్యూస్** సనాతన ధర్మ వ్యాప్తి కోసం విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీ క్రిష్ణ దేవరాయలు విశేషంగా కృషి చేశారని చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. శ్రీక్రిష్ణదేవరాయల వారి 495 వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల మాధవరాయల



గుడిలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విజయనగర సామ్రాజ్యమంతటా ఆలయాలను నిర్మించడం -విస్తరించడం ద్వారా సనాతన ధర్మ పరిరక్షణ కోసం విజయనగర ప్రభువు ఎంతగానో పాటుపడ్డారని చరిత్రకారుడు కొనియాడారు. సనాతన ధర్మ సంప్రదాయాలను ఆచరించడం ద్వారా ప్రజలు గొప్ప జీవితాలను గడిపారన్నారు. గుడి కేవలం భక్తి మార్గానికి మాత్రమే కాకుండా పరిపాలన కేంద్రంగా, విద్యాలయంగా, వైద్యాలయంగా ఉపయోగపడినట్లు ఆధారాలతో సహా మైనాస్వామి వివరించారు. రాయలవారు అనుసరించిన ధర్మ తత్వం వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయన్నారు. శాసనాల గురించి-అందులోని అంశాల గురించి సభికులకు విపులంగా తెలియచేశారు. మాధవరాయల గుడి మహా మండపంలోని రాయలవారి(సామాన్య శకం 1524) శాసనాలను చదివి వినిపించారు. శాసనంలో శ్రీ క్రిష్ణ దేవరాయల కుమారుడు 'తిరుమల దేవ రాయలు రాజ్యం చేయుచుండగా' అని వుండడాన్ని తెలుసుకొని ఆహుతులు ఆశ్చర్యానికి లోనయ్యారు. రాయల వారి చిత్ర పటానికి మరియు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలోమైనా స్వామి సోదాహరణంగా తెలియచెప్పారు. ఉపాధ్యాయులు జగదీష్,సుధాకర రెడ్డి,ఈశ్వరరెడ్డి, రాయల సేవా సమితి నాయకులురామప్ప, సూరి,నాగభూషణ, చందూరు వాండ్లపల్లి రంగప్ప మరియు విశ్రాంత ఉద్యోగులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడమే...

# విజయ దీపం లక్ష్యం : ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ అక్టోబర్ 17 సూర్య న్యూస్** నేటితరం విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చి వారి జీవితాలలో వెలుగులు నింపడానికి సుజనా ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తున్నాయని ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. సుజన ఫౌండేషన్ మరియు క్రిస్ప్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విశ్రాంత ఐఏఎస్ లు అంగన్వాడీలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులతో గురువారం ది వెన్యూ కన్వెన్షన్ సెంటర్లో విజయ దీపం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) సుజనా ఫౌండేషన్ సీఈవో పివి రావ్ , సుజనా ఫౌండేషన్ సలహాదారు వి శ్రీనివాసరావు, విశ్రాంత ఐఏఎస్ అధికారులు క్రిస్ప్ ఫౌండర్ కన్నెగంటి సంధ్యారాణి, వేణుగోపాల్ రెడ్డి,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుజనా చౌదరి మాట్లాడుతూ పది మంది విశ్రాంత ఐఏఎస్ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీ లు, పాఠశాలల్లోని బాల బాలికలు, టీచర్లు, అందరి అవసరాలకు అనుగుణంగా సరికొత్త విద్యా విధానానికి రూప కల్పన చేశారన్నారు. విద్యార్థుల శక్తి, సామర్థ్యాలను వెలికి తీసి వారికి ఇష్టమైన రంగాల్లో, రాణించేలా ప్రోత్సహించడం తద్వారా వారి జీవన జీవన నైపుణ్యాలను మెరుగుపరిచి వారికి ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా సుజాన ఫౌండేషన్, క్రిస్ప్ సంస్థలు కృషి చేస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్లో







మొదటిసారిగా పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా చేపడుతున్న విజయ దీపం కార్యక్రమం విజయవంతం అవుతుందని ఆకాంక్షించారు. ఈ విజయ దీపం కార్యక్రమం ద్వారా ప్రైమరీ పాఠశాల, హై స్కూల్ విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించి వారిలోని ప్రతిభా పాటవాలను గుర్తించి వారికి ఇష్టమైన రంగంలో శిక్షణ ఇవ్వడమే కాకుండా ఉపాధి అవకాశాల కల్పనె ధ్యేయంగా కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారికి ఆసక్తి ఉన్న రంగాన్ని ఎంచుకునేలా ప్రోత్సహించడం, వ్యాపార అభివృద్ధికి ఆర్థిక తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. ప్రధాని మోడీ పదేళ్ల పాలనలో 35 కోట్ల మంది పేదలు దారిద్ర్య రేఖ నుంచి బయటికి వచ్చారన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా కూడా ప్రజలు అనేక చోట్ల దుర్భర జీవితం గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవల కృషి తో పాటూ ప్రజల సహకారం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించొచ్చు అన్నారు. సమిష్టిగా విజయ దీపం కార్యక్రమాన్ని విజయవంతం చేసి రాష్ట్రంలో, దేశంలో పశ్చిమ నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని సుజనా చౌదరి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు సోమువీర్రాజు,ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ బేగ్, టిడిపి అధికార ప్రతినిధి నాగుల్ మీరా, జనసేన నాయకులు అమ్మిశెట్టి వాసు వివిధ పాఠశాలల టీచర్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**మహానంది అక్టోబర్ 17 సూర్య న్యూస్:** పల్లె పండుగతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మహానంది మండల యం పి పి కుమారి యశస్విని రెడ్డి అన్నారు. నంది



పల్లె సీతారామపురం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె భూమి పూజ చేశారు. గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూ.30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి చంద్రమౌళిశ్వర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, అధికారులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బూదిలి శాడిల్స్ పరిశ్రమ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో**

# కార్మికుల ఆందోళన

**గోరంట్ల అక్టోబర్ 17 సూర్య న్యూస్** గోరంట్ల మండల మరిది లోని బూదిలి వద్ద ఉన్న (సాడిల్స్ సీట్ కవర్ ఫ్యాక్టరీలో) దాదాపుగా 650 మంది కార్మికుల పని చేస్తున్నారు,అయితే




కార్మికులకు బోనస్ ఇవ్వలేదని కార్మికులు సీఐటీయూ నాయకుల దృష్టికి తెచ్చారు ,దీంతో ఫ్యాక్టరీ వద్దకు సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ భాష, కార్మికుల దగ్గరకు పోయి ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేయడంతో ఫ్యాక్టరీ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. గోరంట్ల పోలీస్ స్టేషన్ కు సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కమల్ భాష ఫ్యాక్టరీ యాజమాన్యం సీఐ బోయ శేఖర్ కు కార్మిక సమస్యలు వివరించారు, ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఫ్యాక్టరీలో కార్మికుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు, కనీసం భోజనం నాణ్యత కూడా లేకుండా కార్మికులు తింటున్నారని, గతంలో భోజనం సరిగా లేదని కార్మికులందరూ ఫ్యాక్టరీ ముందు ఆందోళన చేయడం కూడా జరిగిందన్నారు, ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో ఈ పరిస్థితి ఉంది అదేవిధంగా స్థానికంగా ఉన్న కార్మికులకు అతి తక్కువ 9 వేల నుండి 11,000 తక్కువ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు, బీహార్ బెంగాల్ ఉత్తర ప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికులకు 14 వేల రూపాయలు ఎక్కువ వేతనం ఇస్తూ స్థానికంగా ఉన్న కార్మికులను శ్రమ దోపిడి చేయి న్న ఫ్యాక్టరీ యాజమాన్యం ఓటి కార్మికులకు ఇష్టం లేకుండా ఓ టి బలవంతంగా చేపిస్తున్నారన్నారు,ఈ సమస్యలు అన్నీ కూడా సిఐ శేఖర్ దృష్టికి తీసుకు వచ్చారు ,భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా చూడాలని ఫ్యాక్టరీ యాజమానికి సిబ్బందికి సూచించారు.

**శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని మర్యాదపూర్వకంగా కలిసి**

# కృతజ్ఞతలు తెలియజేసిన షార్ట్ టెక్స్ రైస్ మిల్ కార్మికులు


**కాకినాడ బ్యూరో అక్టోబర్ 17సూర్య న్యూస్** కాకినాడ పోర్ట్ ఏరియాలో రైస్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న షార్ట్ టెక్స్ రైస్ మిల్ ల నిర్వహణకు అనుమతులు రద్దు చేసిన కారణంగా పనులు లేక అవస్థలు పడుతున్న కార్మికుల పరిస్థితులను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి షార్ట్ టెక్స్ రైస్ మిల్లులకు అనుమతి మంజూరు చేయించిన సందర్భంగా శాసనసభ్యులు వనమాడి కొండబాబు ని ఆయన స్వగృహం నందు షార్ట్ టేక్స్ రైస్ మిల్ ఓనర్స్ మరియు




కార్మికులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా షార్ట్ టెక్ రైస్ మిల్ కార్మికులు మాట్లాడుతూ పోర్ట్ ఏరియాలో నడుస్తున్న షార్ట్ టెక్స్ రైస్ మిల్ అనుమతులు రద్దు చేసిన సందర్భంగా పనులు లేక ఇటువంటి ఆదాయము లేక గత మూడు నెలలుగా అనేక ఇబ్బందులకు ఎదుర్కోవడం జరిగిందని మా కార్మికుల సమస్యలను కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన తమ సమస్యలను ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు సివిల్ సప్లై మంత్రివర్యులు అధికారులు దృష్టికి తీసుకువెళ్లి సార్టెక్స్ రైస్ మిల్ నిర్వాహనకు అనుమతులు మంజూరు చేయించి తమను ఆదుకున్న సందర్భంగా నేడు శాసనసభ్యులు వారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు.

# ఆలయంలో అన్నదానానికి రూ.లక్ష విరాళం

**జగ్గయ్యపేట అక్టోబర్ 17 సూర్యన్యూస్** పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలోని నిత్యాన్నదాన పథకానికి గుంటూరు పట్టణంలోని కొరిటపాడు వాస్తవ్యులు




కారసాని భద్రరెడ్డి,విజయలక్ష్మి దంపతుల కుమారుడు వెంకట మంజునాథరెడ్డి గురువారం లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. అలాగే శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారీ నిమిత్తం 50 వేల రూపాయలు ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాస్,ఆలయ కార్య నిర్వహణ అధికారి మరియు డిప్యూటీ కమిషనర్ కిషోర్ కుమార్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల్లో అభివృద్ధి పండుగ

**రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**కాకినాడ బ్యూరో గండేపల్లి అక్టోబర్ 17సూర్య న్యూస్** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నడుం బిగించారని అందులో భాగంగానే "పల్లె పండుగ" పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టటం జరిగిందని శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం గండేపల్లిమండలంలోతాళ్లూరు, నీలాద్రి రావు పేట, జెడ్ రాగంపేట,పి.నాయకంపల్లి, య ల్లమిల్లి గ్రామాలలో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తో కలిసి భూమిపూజ చేశారు. తాళ్లూరు 40 లక్షలు, నీలాద్రి రావు పేట 40 లక్షలు, జెడ్ రాగంపేట 10 లక్షలు, టీ నాయికంపల్లి 15, య ల్లమిల్లి 40 లక్షలు నిధులు తీసుకురావడం జరిగిందని అన్నారు. నీలాద్రి రావు పేటలో పద్మ ఇండస్ట్రీస్ అధినేత కంచర్ల శ్రీనివాస్ ఆరో ప్లాంట్ రిపేర్ నిమిత్తం 2 లక్షల రూపాయలు విరాళంగా అందించారు. వారిని ఎమ్మెల్యే నెహ్రూ సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ గడచిన ఐదేళ్లకాలంలో గ్రామాలు కనీస అవసరాలకు నోచుకోలేదన్నారు. నిధులను ప్రక్కదారి పట్టించటంతో



పంచాయితీలు నిధుల కొరతతో విలవిల్లాడాయన్నారు. కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం పరుగులు తీస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు అధికారంలో ఉండాలని సూచించారు. ఇకపై అభివృద్ధి పనులు చేస్తూ పేదలకు అండగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, కందుల బాబ్జి కోర్పు సాయి తేజ, జాస్తి వసంత్, కందుల విజయ్, శిలామంతుల వీరబాబు, కురుకూరి వీర వెంకట చౌదరి, మాజీ సర్పంచ్ పి .వెంకటేశ్వ రరావు, దాపర్తి సీతారామయ్య, అడబాల భాస్కరరావు, పాలకుర్తి ఆదినారాయణ, ఉండవల్లి చందు, కొండ్రపు అప్పలరాజు, యల్లమిల్లి సీఎం, పెనుమర్తి భాస్కరరావు, ఎంపీడీవో నాతి బుజ్జి, ఎమ్మార్వో శ్రీనివాస్, కూటమి నాయకులు, అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కెఈ.శ్యామ్ కుమార్**

**పత్తికొండ అక్టోబర్ 17 సూర్య న్యూస్** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయం నందు స్తానిక శాసనసభ్యులు కెఈ.శ్యామ్ కుమార్ ఆద్వర్యంలో వాల్మీకి




మహర్షి చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం గురువారం కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలను పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ కుమార్,జిల్లా కలెక్టర్ రంజిత్ భాష లు పాల్గొని వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ"వాల్మీకి యువగళంలో నారా లోకేష్ గారు వాల్మీకులకు ఇచ్చిన హామీ మేరకు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు.వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ లకు వాల్మీకుల తరుపున ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి నాయకులు వివిధ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు తో పాటు సేవా కార్యక్రమాలు

**దేవరపల్లి అక్టోబర్ 17 సూర్య న్యూస్** దేవరపల్లిలో పల్లపువీధి రామాలయం వద్ద దేవి శరన్నవరాత్రులు ముగింపు రోజున రంగారంగా వైభం అమ్మవారిని గ్రామొత్సవం





నిర్వహించారు గ్రామ పుర విధుల్లో అంగ రంగా వైభవం గా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయికిరణ్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సేవా కార్యక్రమలు నిర్వహించా లన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తలకి సాయికిరణ్ కోగిన ప్రసాద్ ఈలప్రోలు జగదీష్ గోగినే వేణు పిచ్చికల సోమరాజు నాదేళ్ల విజయరాజుకురుకూరు భారత్ యాగంటి పోసిబాబు ఉప్పలపాటి దినేష్ కూచిపూడి విష్టజుజ్జవారపు మనిరాజు ఉప్పలపాటి మురళి పిన్నమని లిఖిత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ



అన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లా పోలీ స్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అధ్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు.కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## శనగ విత్తనాలుపై... రాయితీ సదుపాయం

**వ్యవసాయ అధికారి ఎన్ వెంకట సుబ్బారెడ్డి**

**దుత్తలూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండలం లో రాయితీ పై శనగ విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవలసిందిగా మండల




వ్యవసాయ అధికారి ఎన్ వెంకట సుబ్బారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.అదేవిధంగా రైతు సేవా కేంద్రాలలో, సొసైటీ ఆఫీసు లో ఎరువులు కూడా అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే శనగ విత్తనాలు 25 శాతం రాయితీ పై ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా శనగల సబ్సిడీ వివరాలు మేరకు జెజి -11ధర క్వింటాల్లో పూర్తి ధర 9400 రూపాయలు, సబ్సిడీ 2350 రూపాయలు ,రైతు చెల్లించవలసిన ధర 7050 రూపాయలు, కెఓకె -2 ధర క్వింటాల్లో పూర్తి ధర 12100 రూపాయలు ,సబ్సిడీ 3025 రూపాయలు, రైతు చెల్లించవలసిన ధర 9075 రూపాయలు, అని తెలిపారు.అనంతరం రైతు పట్టాదారు పాసు పుస్తకం , ఆధార్ కార్డు, ధరఖాస్తు పత్రం , మొబైల్ ఫోన్ తీసుకుని సంబంధిత రైతు సేవా కేంద్రాలలో ఈనెల 30వ తేదీ లోపు మండలం లోని ప్రజలు వారి పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## వాల్మీకి మహర్షి బాటలో నడుద్దాం

**చిలమాత్తూర్ (రూరల్), అక్టోబర్ 17 సూర్య న్యూస్** ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి చూపిన బాటలో నడుద్దామనిశ్రీ సత్యసాయి జిల్లా వాల్మీకి రిజర్వేషన్ సమితి అధ్యక్షుడు





జయచంద్ర తెలియ జేయడం జరిగింది వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయచంద్ర వాల్మీకులను ఉద్దేశించి మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మానవాళికి మార్గ నిర్దేశం అన్నారు. అధర్మం నుంచి ధర్మం, అసత్యం నుంచి సత్యం వైపు సమాజాన్ని నడిపించాలన్నదే వాల్మీకి మహర్షి ఆశయమన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి రిజర్వేషన్ సమితి జిల్లాఅధ్యక్షులు జయచంద్ర చిలమాత్తూరు మండల అధ్యక్షులు టీ.శ్రీనివాసులు, బీజేపీ మండలనాయకులు లక్ష్మీనారాయణ, బీజేపీ యువ మోర్చ సంతోష్ రెడ్డి,మూర్తి, మల్లికార్జున,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# నందవరం లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని కోరిన వాల్మికులు**

**నందవరం అక్టోబర్ 17 సూర్య న్యూస్** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నందవరం లో స్థానిక రామస్వామి



దేవాలయం నందు వాల్మీకి చిత్రపటానికి కిందిగేరి,పైగేరి పెద్దలు ,యువకులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నందవరం తహసిల్దార్ కార్యాల యంలో తహసిల్దార్ శ్రీనివాసులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సరస్వతి విద్యాపీఠం పాఠశాల నందు ప్రధానోపాధ్యయులు లింగమూర్తి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. నందవరం విశ్వహిందూ పరిషత్ బజారంగ్ దళ్ కార్యాలయం లో మండలంలోని ముగతి, మాచాపురం, కనకవీడు, నాగులదిన్నే, హలహర్వీ, వివిధ గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా




నిర్వహించారు.ఈ సందర్బంగా గ్రామ వాల్మీకి నాయకులు మాట్లాడుతూ. వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా వాల్మీకి సోదర సోదరీమణులు అందరూ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలా జరుపుకోవాలని రాష్ట్రంలోని వాల్మీకి సోదర సోదరీమణుల అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్యాబినెట్ లో వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని జీవో పాస్ చేయాలని వాల్మీకుల చిరకాల కోరిక మేరకు రాష్ట్రవ్యాప్తంగా



ఉన్న వాల్మీకులందరినీ ఎస్టీలుగా గుర్తించాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకులు చాలా వెనుకబడి ఉన్నారని ముఖ్యంగా రాయలసీమలోని 8 జిల్లాలలోని వాల్మీకులు సామాజికంగా, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు వాల్మీకులను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు .నందవరం లో సాయంత్రం వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని డప్పు వాయిద్యాల నడుమ పూర విడులగుండా ఊరేగింపు నిర్వహించారు.

## దండువారి పల్లి గ్రామంలో ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల పరిధిలో ని దండువారిపల్లి గ్రామంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అనంతరం పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ శింగనమల నియోజవర్గం కార్యదర్శి తలారి నారాయణస్వామి మాట్లాడుతూ



రామాయణం సృష్టికర్త శ్రీ వాల్మీకి మహర్షి రచించడం జరిగిందని మేము కూడా వాల్మీకులుగా జన్మించడం పూర్వ జన్మలో ఎంతో పుణ్యం చేసుకున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి తలారి నారాయణస్వామి మరియు తలారి రామాంజనేయులు తలారి పెద్దన్న తలారి తిరుపతయ్య తలారి సూర్యనారాయణ తలారి రంగయ్య తలారి పెద్దయ్య మరియు గ్రామస్తులు అందరూ పాల్గొనడం జరిగింది.

## తహసిల్దార్ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**యాడికి అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల తహసిల్దార్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన రామాయణం మరియు ఆయన ధర్మసత్య సమాజ సేవకు చేసిన గణనీయమైన సేవలను గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డిప్యూటీ తహసీల్దార్ ఆఫీసు సిబ్బంది మరియు %ఎ=ూ%, విలేజ్ సర్వేయర్ లు, %ఎ=ూ% లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ ఆర్ రమేష్ చేతులు మీదుగా సిసి రోడ్లకి భూమి పూజ

**పామిడి అక్టోబర్ 17 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్లె గ్రామాలు అభివృద్ధి చేయాలని ఉద్దేశంతోనే పల్లె పండుగ అధికారానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల



పవన్ కళ్యాణ్ శ్రీకారం అందులో భాగంగానే గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మలూరు జయరాం పామిడి మండల ఇంచార్జ్ ఈశ్వర్ గురువారం పల్లె పండుగ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఆర్ఆర్ రమేష్ ముద్దుల మీదుగా సిసి రోడ్లు భూమి పూజ చేశారు అనంతరం ఆర్ఆర్ రమేష్ తెదేపా నాయకుడు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ సి రోడ్లు డ్రైనేజీ సమస్య తెలుసుకొని పరిష్కరించేందుకే చేపట్టి ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే త్వరలో శాసనసభ్యులు గుమ్మలూరు జయరాం ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో అభివృద్ధి చేసి చూపిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజస్నా ఈ ఓ ఆర్ డి మండల కన్వీనర్ ముసలి రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రామాంజనేయులు, రాజశేఖర్, నక్క హరి, కూటమి నాయకులు గ్రామ ప్రజలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

**:జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్** జిల్లాలో గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి.






పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు.క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలనిఅధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గజల్ శ్రీనివాస్ గానం చేసిన భాగవతాల తెలుగు ఆడియోలను ఆవిష్కరించిన శంకరాచార్య శ్రీ అవి ముక్తేశ్వరానంద సరస్వతి

**విజయవాడ అక్టోబర్ 17 సూర్య న్యూస్** డా.గజల్ శ్రీనివాస్ స్వరపరచి, గానం చేసిన పోతన విరచిత భాగవతం లోని ముఖ్య 108 పద్యాలు, కవిత్రయం రచించిన ఆంధ్ర మహాభారతంలోని ముఖ్య 108 పద్యాలు, డా.ముకుంద శర్మ వ్రాసిన గేయ రామాయణాల ఆడియోలను ఉత్తరాఖండ్ జ్యోతిర్ మఠ్ శంకరాచార్య శ్రీ అవిముక్తేశ్వరానంద సరస్వతి స్వామీ తిరువనంతపురం (కేరళ) శ్రీ పద్మనాభ స్వామి వారి ఏకాంత దర్శన అనంతరం వేలాది మందిభక్తుల సమక్షంలో ఆవిష్కరించారు. మన సనాతన ధర్మంలో అతి ముఖ్యమైన రామాయణ, భారత, భాగవతాల తెలుగు ఆడియోలను ఒకే రోజు ఆవిష్కరించడం అతి





గొప్ప ధార్మిక కార్యక్రమము అని, వీటిని స్వరపరచి సందర్భ ,తాత్పర్య సహితంగా అందరికీ అర్థమయ్యేలా గానం చేసిన డా.గజల్ శ్రీనివాస్ అభినందనీయుడని శ్రీ శంకరాచార్య అన్నారు.ఆడియో తొలి ప్రతులను సి.ఎల్.రాజం దంపతులకు, మిజోరమ్ పూర్వ గవర్నర్ కుమ్మనం రాజ శేఖర్ లకు స్వామి వారు అందించారు.

# పామిడి అభివృద్ధి నా లక్ష్యం

**అభివృద్ధి చేసి చూపిస్తా పనిచేస్తానంటున్న ఈవో గోపాల్**

**పామిడి అక్టోబర్ 17 సూర్య న్యూస్** పట్టణంలో గతంలో పనిచేసిన అధికారులు కొంతమంది ఇష్టారాజ్యంగా పనిచేసే కొన్ని కాలనీలలో సైడ్ కాలువల ద్వారా మురుగు నీరు పోకుండా ఇబ్బందులు పడుతుంటే దీన్ని గమనించిన పామిడి పంచాయతీ ఈ వో గత నాలుగు రోజుల నుంచి పామిడి పట్టణంలో పలు కాలనీలలో స్వయాన పర్యటించి జెసిపి తో డ్రైనేజీ సమస్య తీర్చి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు పరవేక్షణలో ఆరోగ్యాలు కాపాడటానికి ముందంజలో ఉన్నారు. ఎందుకంటే ఇప్పుడు సీజనల్ వ్యాధులు వస్తున్నందున రోడ్లపై ఎక్కడే గాని మురుగునీరు ప్రవహించకుండా చూడాలని చెప్పడమే గాక స్వయాన అనే పర్యటించి కాలనీవాసులతో మాట్లాడుతూ కాలనీలో మా సిబ్బంది ప్రతిరోజూ మీరు కూడా రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వయకుండా చూడండి ఎందుకంటే మీ ఆరోగ్యం బాగుంటే ప్రజలు కూడా ఎప్పుడు ప్రశాంతంగా ఉంటారు త్వరలో ట్రాఫిక్ సమస్య మున్సిపల్ కాంప్లెక్స్ లు ఎక్కడ అవినీతికి తావు లేకుండా ప్రజల ఆదేశాల మేరకు



టెండర్లు ఏసీ పంచాయతీకి ఆదాయం చేసే విధంగా చేసి చూపించడమే గాక ప్రజలకు అన్ని రకాల అందుబాటులో ఉండే సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ గా ఉంటూ మా కాలనీలోకి వచ్చి పర్యటించి సమస్యలు తెలుసుకుంటు



న్నందుకు మాకు చాలా సంతోషంగా ఉంది కాలనీవాసులు తెలియజేశారు.కార్యక్రమంలో పంచాయితీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారిని బాగు చేయండి మహాప్రభో



**హిందూపురం అక్టోబర్ 17 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలోని కంచిసముద్రం రహదారి అధ్వానంగా తయారైన పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు రహదారిని బాగు చేయాల్సిన అవసరం ఉందని కంచి సముద్రం గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు ఈ రహదారిలో ప్రయాణం అగమ్యగొచరం గా తయారందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రయాణం చేస్తూ ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామానికి చెందిన పెద్దలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత రోడ్ల భవనాలు శాఖ అధికారులు కలుగజేసుకుని రోడ్డును బాగుపరచాలని గ్రామానికి చెందిన దత్తు, మద్దిపి గ్రామానికి చెందిన గంగాధరప్ప,లక్ష్మీనారాయణ రెడ్డి, తదితరులు రోడ్డును బాగు చేయండి మహా ప్రభో అని వేడుకుంటున్నాను.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




**కౌతాళం అక్టోబర్ 17 సూర్య న్యూస్** : శ్రీ రాముడి వ్యక్తిత్వాన్ని తొలిసారిగా రామాయణంలో ఆవిష్కరించిన శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కౌతాళం మండలం జిల్లా పరిషత్ కన్నడ హై స్కూల్ లో హై స్కూల్ చైర్మన్ సిరుగుప్ప లింగేష్ మరియు హై స్కూల్ హెడ్మాస్టర్ సుధాకర్ వాల్మీకి చిత్రపటానికి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ నాగరాజ్ మైబు నాగేష్ క్రిష్టప్ప వీరేష్ పాల్గొనడం జరిగింది.

### బేతాపల్లిలో శ్రీ శ్రీ శ్రీ వరలింగేశ్వర స్వామి

# ప్రాణ ప్రతిష్ట మహోత్సవం

**గుత్తి అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండలం లోని బేతపల్లి గ్రామంలో ఊరి పెద్దల ఎన్నో ఏండ్ల కళ ఈరోజుకు నెరవేరి నందువల్ల శ్రీ వరలింగేశ్వర ప్రాణప్రతిష్ట మహోత్సవం



జరిగినది. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో నవ మంది దంప తులు మూడు రోజులుగ హోమం ముందు పూజ పునస్కారాలు చేసుకొని మూడవరోజు శివలింగ ప్రతిష్ట చేసి ధ్వజస్తంభం నిల బెట్టడం జరిగినది . ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున శివ భక్తులు శివ మల్లన్నలు ఆ శివయ్యను పూలమాలలు వేసి కొబ్బెర కాయలు సమర్పించి పూజించారు. ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

### మహిళల అక్రమ రవాణా ను

# అరికట్టడం అందరి భాధ్యత

**ఐ సి డి యెస్. సిడిపిఓ కె.నాగలక్ష్మి**

**గోపాలపురం అక్టోబరు 17 సూర్య న్యూస్:** సమాజంలో అక్రమ రవాణాను అరికట్టడలో అందరూ భాగస్వాములు కావాలని. సిడిపిఓ కే నాగలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం




మండలంలో.ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ మనుషుల అక్రమ రవాణా పైన అవగాహనా కార్యక్రమం సిడిపిఓ నాగలక్ష్మి అధ్యక్షతన కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ శిక్షణ కార్యక్రమం ను ఉద్దేశించి ప్రజ్వల స్వచ్ఛంద సేవా సంస్థ కో–ఆర్డినేటర్ శ్రావ్య శృతి మాట్లాడుతూ ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచం లోనే అతి పెద్ద నేరంగా ఉంది, ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు ,మహిళలు దీనికి గురి అవుతున్నారు, ప్రతి ఒక్కరు దీని పైన అవగాహన కలిగి ఉండాలని ముక్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారు అని అన్నారు. ప్రతి మహిళ తమ పరిధిలో ఉన్న వారికీ అవగాహనా కల్పించి రక్షించాలని అన్నారు . ఈ అక్రమ రవాణాకు, లైంగిక వ్యాపారానికి వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ గత 28 సంవత్సరాలుగా పద్మ శ్రీ డా. సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో సంబంధిత మహిళా శిషు సంక్షేమ శాఖ, పోలీస్, విద్యా శాఖ, న్యాయ శాఖల సమన్వయముతో ఇప్పటి వరకు 28,200 మంది అమ్మాయిలను మహిళలను కాపాడి వారికి పునరావాసం కల్పించడం జరిగింది. సిడిపిఓ నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజం లో జరుగుతున్న అక్రమ రవాణా ను అరికట్టడం లో అందరు భాగస్వామ్యం కావాలి అని మరియు ప్రతి గ్రామ లలో కమ్యూనిటీ విజిలెంట్ గ్రూప్స్ ను ఏర్పాటు చేయడం ద్వారా అందరు అప్రమతంగా ఉంటారని అన్నారు. అక్రమ రవాణాకు గురిఅయిన పిల్లలను శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ మరియు లైంగిక దోపిడీ కి అమ్ముతున్నారు. నేటి కాలంలో యువత మొబైల్ ఇంటర్నెట్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్ కి గురి అవుతున్నారు, అనుమానస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలని ప్రమాదాలకు గురి అవుతామన్న సందర్భాలలో 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలి అని అన్నారు. గ్రామల పరిధిలో అవగాహనా కల్పించి జాగ్రత్త గా ఉండాలని చెప్పారు. ఈ లైంగిక వ్యాపారానికి పేద, మధ్య తరగతి, మారుమూల గ్రామాల యువతులను ఉద్యోగం, సినిమా అవకాశాలు, డబ్బు ఆశ తో మభ్యపెట్టి తీసుకెళ్లి వ్యభిచార గృహాలకు అమ్ముతున్నారు, అక్కడ వారు చాలా దుర్భర స్థితిలో చనిపోతున్నారు. ఈ శిక్షణలో అంగన్వాడీ టీచర్లకి లఘు చిత్రల ద్వారా అవగాహనా కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజ్వల ,అసిస్టెంట్ కోఆర్డినేటర్స్ , సుప్రీయ, శివకుమార్, అనిల్ కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న పలు నాయకులు

**యాడికి అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని అంకాలమ్మ వీధి లో వాల్మీకి సోదరుల ఆహ్వానం మేరకు, వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొని శ్రీ పాద వారి రామాయణం చదివిన వారు విన్నవారు కూడా విపవి ముక్తులవుతారు. ఇది ధ్యాన ధాన్య సంపదలు కలిగిస్తుంది. కీర్తి ఆయువూ వృద్ధి చెందుతుంది కార్య నిర్వాహకులకు విజయ సిద్ధి కలిగిస్తుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు వాల్మీకి సోదరులకు తెలియజేశారు. యాడికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరి రంగయ్య, త్రినాథ్ రెడ్డి, దడియాల ఆది, నాగ ముని రెడ్డి , వాల్మీకి సోదరులు, పాండు, రవి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. వాల్మీకి విగ్రహానికి, అంకాలమ్మ తల్లి దేవాలయంలో పూల మాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల బిజెపి నాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ





కార్యక్రమంలో తాడిపత్రి అసెంబ్లీ కో కన్వీనర్ పొట్టే గంగాధర్ యాడికి మండల అధ్యక్షుడు చింతా చౌడయ్య జిల్లా కార్యదర్శి పాండు లక్ష్మీదేవి కిసాన్ మోక్ష అధ్యక్షుడు తిరంపురం జగదీష్ ఓ బి సి మోక్ష అధ్యక్షుడు రంగస్వామి ఉపాధ్యక్షులు వద్ది శేఖర్ పులేం సురేష్ కార్యదర్శులు పగిరాయి రామాంజనేయులు పోలేం శంకర్ శివకృష్ణ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

### వింత విచారం-కీడు వచ్చిందని అనుమానంతో

# గ్రామాన్ని ఖాళీ చేసిన గ్రామస్తులు


**వేములపల్లి అక్టోబర్ 17 సూర్య న్యూస్** ఊరికి కీడు వచ్చిందంటూ ఊర్లో జనాలందరూ గురువారం తెల్లవారిసరికి వనభోజనాలకు వెళ్లారు. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం



శెట్టిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో గత కొన్ని రోజుల నుండి గ్రామంలోని ప్రజలు కొంతమంది అనారోగ్యంతో మరి కొంతమంది రోడ్డు ప్రమాదంలో ఇంకొకరు వయసు అయిపోవడంతో ఇలా ఏదో ఒక కారణంతో గ్రామంలోని పలువురు మృతి చెందారు. దీంతో భయాందోళనకు గురవుతున్న గ్రామ ప్రజలు పలుమార్లు గ్రామ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ప్రతి ఏటా వన భోజనాలు గురువారం వెళ్లాల్సి ఉండగా ఈ ఏడాది ఆదివారం వెళ్లడంతో అపచారం జరిగిందని దీంతో గ్రామంలోని ఒక్కొక్కరు చనిపోతున్నారని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు సమస్య పరిష్కారమయ్యే విధంగా గ్రామంలోని ప్రజలు గురువారం రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే ఆరు బయట కలాపి కూడా చల్లకుండ, పొయ్యి ముట్టించకుండా అందరూ తమ పంట పొలాలకు గ్రామ పొలిమేర అవతల తరలి వెళ్లి అక్కడే వంట వార్పు చేసుకొని తిని సూర్యాస్తమయం తర్వాత గ్రామానికి చేరుకోవాలని పెద్దమనుషులు నిర్ణయించి గ్రామంలో డప్పు చాటింపు వేయించారు. దీంతో ఉదయాన్నే ప్రజలు మొత్తం ఊరి అవతలికి తరలి వెళ్లారు కొంతమంది గ్రామ ప్రజలు కీడు లేదు ఏమీ లేదు అని కొట్టి పారేస్తుండడం గమనార్హం

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**గోరంట్ల అక్టోబర్ 17 సూర్య న్యూస్** గోరంట్ల పట్టణ కేంద్రంలో గురువారం ఘనంగా వాల్మీకి జయంతి వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమవేడుకలలో ముఖ్య అతిథులుగా పెనుకొండ టీడీపీ సీనియర్ నాయకులు,మంత్రి భర్త వెంకటేశ్వర్ రావు, సీఐ బోయ శేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.



గతంలో ఎన్నడు లేని విధంగా వాల్మీకి జయంతిని రాష్ట్రస్థాయి పండుగగా నిర్వహించడం ఎన్ డి ఏ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్య క్రమంలో వాల్మీకి సంఘం నాయకులు అన్నపూర్ణ హోటల్ ఆదినారాయణ, అడవి శంకర,పూలేరు మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, బెల్లల్ చెరువు చంద్ర, బీజేపీ నాయకులు లక్ష్మీ నారాయణ ,శ్రీనాథ్,విజయ లక్ష్మి, లక్ష్మీనరసు, సుబ్బరాయుడు,జయరామ్ ,మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘు నాథ్ రెడ్డి, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి,ఉత్తంరెడ్డి, సుబ్రహ్మణ్యం వెంకటేష్ నిమ్మల శ్రీధర్,నిదిమామిడి,కట్టుబడి అంజి నేయులు, నరేంద్ర,బాబు,ఓబులప్ప, గాండ్ల ఆంజనేయులు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### పల్లె పండగ అభివృద్ధి కార్యక్రమంలో

# ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి కార్యక్రమం

**నెల్లూరు/ కొవ్వూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు మండల పరిధిలోని కోవూరు గ్రామపంచాయతీ ఆఫీస్ నందు జరిగిన. పల్లె పండుగ కార్యక్రమంలో కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ఆధ్వర్యంలో జరుగుతున్న పల్లె పండుగ కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి ఎంతో చేయూతనిస్తుందని గత ప్రభుత్వం ఖాళీ ఖజానా విడిచి వెళ్లినప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే తరుణంలో ఎటువంటి వెనకంజ వేయడం జరగదని ప్రభుత్వంలో పంచాయతీలలో మురుగు కాలువల కూడికను తీసిన దాఖలాలే లేవని గంపెడు మట్టి కూడా కూడిక తీయలేదని వెల్లడించారు. కోవూరు మండలానికి సంబంధించి సిసి రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక కోటి 18 లక్షలు విడుదల చేసిందని మరియు ఎప్పటినుండో నోచుకోని బుచ్చి నుండి ఊటుకూరు రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడానికి ఒప్పుకుందని ఈ రోడ్డును శాంక్షన్ చేయించడానికి మన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ఎంతో కృషి చేశారని అదేవిధంగా జిల్లాలోని ఎన్నో అభివృద్ధి పనుల కోసం ఆయన ఎంతో కృషి చేస్తున్నారని ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని , కోవూరు మండలం అభివృద్ధి పనుల కోసం ప్రశాంతి రెడ్డి గారు ఈరోజు శంకుస్థాపన చేశారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నిర్మాల ఆనంద్ బాబా, ఎంపీడీవో, టిడిపి నాయకులు,జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు







# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**హిదూపురం అక్టోబర్ 17సూర్య న్యూస్** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదికవి వాల్మీకి మహర్షి కి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు హనుమంతప్ప, మూర్తి, రాము,అనిల్, సూరి, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, మరియు బజరంగ్దళ్ మండల అధ్యక్షులు నవీన్ కుమార్,టిడిపి నాయకులు మూర్తి, అనిల్ కుమార్, యువ మోర్చా అధ్యక్షులు రాజు, విజయ్ కుమార్, జై చంద్ర,డాన్, సూరి, రాజు, బి సి కాలనీ వాల్మీకి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును

# పునరుద్ధరించి పథకాలు అమలు చెయ్యాలి

**నిర్మాణానికి ఉచిత ఇసుక ఇవ్వాలని సిఐటియు**

**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి వినతి పత్రం అందజేసిన సిఐటియు నాయకులు**

**ఎన్టీఆర్ బ్యూరో అక్టోబర్ 17 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లాలో సుమారు 1.50 లక్షల మంది భవన నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఇసుక క్వారీలు ఆపివేసి కార్మికులకు పనులు లేకుండా చేశారు భవన నిర్మాణ కార్మికుల కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డు ద్వారా గత అనేక సంవత్సరాలుగా అమలవుతున్న సంక్షేమ పథకాలను ఆపేస్తూ 1214 మెమో జారీచేసింది. ఫలితంగా లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు గత ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుని పునరుద్ధరించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొన్న నిర్మాణ కార్మికులు తెలుగుదేశం కూటమికి భారీ విజయం చేకూర్చారు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న వారు బహిరంగంగానేప్రకటించారు. అయినా నేటికీ సంక్షేమబోర్డు పథకాల పునరుద్ధరణ విషయం మాట్లాడటంలేదుఉచితంగా ఇసుక అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తున్నప్పటికీ రవాణా ఛార్జీల పేరుతో గతంలో ఉన్న రేట్ల కన్నా అధికంగా అవుతుంది. ఈ భారాన్ని భరించలేక చిన్న, మధ్యతరగతి నిర్మాణదారులు నిర్మాణాలు అర్ధంతరంగా ఆపివేస్తున్నారు. ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. ప్రభుత్వం ఇసుక పాలసీని సమీక్ష చేసి ధరలు అందుబాటులో ఉండేలాగా అవసరమైన వినియోగదారులకు ఇసుక వెంటనే సరఫరా జరిగేటట్లుగా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన వరదల వలన లక్షలాది ముంపుకు గురయ్యారు. వీరిలో నిర్మాణ రంగ కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు.



వీరంతా పనులు లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున ముంపుకు గురైన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం మరియు పని దొరికే వరకు సంక్షేమబోర్డు ద్వారా జీవన భృతి చెల్లించాలని కోరుతున్నాము మెమో నెం.1214ను రద్దు చేసి సంక్షేమబోర్డును పనిచేయించి పథకాలను కొనసాగించాలి. జిల్లాలోని క్వారీలన్నింటిని తెరిచి ఉచితంగా ఇసుక అందించేందుకు చర్యలు తీసుకోవాలి. స్థానికంగా వున్న మున్నేరు, వాగుల్లో కూడా ఇసుక తవ్వుకోడానికి అనుమతి ఇచ్చి అందరికీ ఇసుక అందుబాటులోకి తీసుకురావాలి. నిర్మాణదారులపై ఆర్థికభారం లేకుండా చూడాలి సంక్షేమబోర్డు క్లయిమ్లకు ఇచ్చే పరిహారాలు పెంచాలి. నూతన పథకాలు ప్రవేశపెట్టాల. వరద వలన ముంపుకు గురైన కార్మికులకు నష్టపరిహారం పనులు కోల్పోయిన వారికి సంక్షేమబోర్డు ద్వారా భృతి ఇవ్వాలి ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా, బి.రాము నాయకులు ఎస్. రామనాధం, కె.రవి,కె.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# రైతే దేశానికి వెన్నెముక

**ఎమ్మెల్యే మద్దిపాటి**

**తూర్పుగోదావరి/గోపాలపురం అక్టోబర్ 17 సూర్య న్యూస్:** వ్యవసాయం చేసే రైతే దేశానికి వెన్నెముక అనే నినాదంతో రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే



మద్దిపాటి వెంకటరాజు గురువారం మండలంలోని వ్యవసాయ మార్కెటింగ్ ఆవరణలో డ్రిప్ ఇరిగేషన్ యంత్ర సామగ్రిని రైతులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతానికి నూతన ఒరవడిలో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు. ఐదు ఎకరాలు ఉన్న రైతులకు 90 శాతం సబ్సిడీపై పరికరాలను అందించినట్లు తెలిపారు. ఈ డ్రిప్పు విధానాన్ని రైతులు మూడు విధాలుగా కోరుకుంటున్నారు 90% 70% 50% సబ్సిడీలతో అందించనున్నట్లు తెలిపారు. బిందు సేద్య విధానంతో రైతులకు ఖర్చు తగ్గడంతో పాటు అధిక దిగుబడును సాధించవచ్చునని, రైతులకు ఎంతో లాభదాయకంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. రైతులు పండించే పంటను అధిక ఉత్పత్తిని పెంచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తుందని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం రైతు పక్షపాతిగా ఉంటుందని అన్నారు. గోపాలపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో రైతులకు గిట్టుబాటు ధర వచ్చేంతవరకు ధాన్యాన్ని నిలువ చేసుకునే విధంగా గోడౌన్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. రైతులకు సేవా దృక్పథంతో అందించాలి తప్ప, లాభాపేక్ష లేకుండా, రైతులకు అందించాలని డీలర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రొంగల. సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొర్లపాటి రాము, గద్దె హరిబాబు, మండల అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన

# ఎంపీడీవో ఎం.స్వర్ణత



**పత్తికొండ అక్టోబర్ 17 సూర్య న్యూస్** పత్తికొండ మండలం ఎంపీడీవో గా ఎం. స్వర్ణత నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ కుమార్ ను గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ క్యాంప్ కార్యాలయం నందు ఎమ్మెల్యే గారికి బొకే సమర్పించి మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ పత్తికొండ మండల అభివృద్ధి కొరకు పనిచేస్తానని తెలిపారు.అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి పారిశుధ్య డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేసి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.

## విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న

# ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి


**దగదర్తి అక్టోబర్17 సూర్య న్యూస్** ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి దగదర్తి మండలం నారాయణపురం గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన శ్రీ మాధవయ్య స్వామి



దేవస్థానంలో ధ్వజస్తంభం,మరియు విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా గ్రామస్తులు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు అనంతరం గ్రామస్తులతో కలిసి విగ్రహాల ప్రతిష్ట,ధ్వజస్తంభం కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఎమ్మెల్యే గారికి గుడి కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ ప్రతిష్ట మహోత్సవంలో ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దగదర్తి మండలం ఇంచార్జ్ పమిడి రవికుమార్ చౌదరి,మండల అధ్యక్షులు అల్లం హనుమంతరావు,టిడిపి నాయకులు శ్రీహరి నాయుడు, మారుబోయిన వేణుగోపాల్, గోపిసాని శీనయ్య,దేగ అంకయ్య,పులి శ్రీనివాసులు,పులి సురేష్, గద్దగుంట మాధవరావు మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహానికి పూలమాలలు వేసిన వాల్మీకులు

**పామిడి అక్టోబర్ 17 సూర్య న్యూస్** పట్టణంలో ఉన్నటువంటి వాల్మీకి విగ్రహానికి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులందరూ వాల్మీకి విగ్రహానికి పూలమాలలు



వేశారు. అనంతరం వా ల్మీ కు ల ు మాట్లాడుతూ మనం గత జన్మలో చేసుకున్న పుణ్యమే మనము వాల్మీకులుగా పుట్టడం ఎందుకంటే రామాయణం ఉన్నది ఆ రామాయణం లోనే విజయంత గొప్పవారు చెప్పకనే ప్రతి ఒక్కరికి తెలియజేసిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అన్నారు.ఏది ఏమైనా వాల్మీకులందరూ కలిసికట్టుగా ఉండి ఏదైనా సాధించుకోవచ్చు కానీ కొంతమంది మనలో మనకే విభేదాలు సృష్టించి పక్క వాళ్ళు లాభపడుతున్నారు అవన్నీ పక్కనపెట్టి ఇప్పటికైనా మనమందరం కలిసి మెలిసి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పామిడి వాల్మీకి మండల అధ్యక్షుడు శ్రీ ఈశ్వరయ్య మాజీ ఏడీసీసీ చైర్మన్,పా మిడి వీర, కరూర్ శివశంకర్,జి కొట్టాల ఓబులేష్ అనంపల్లి సుంకప్ప, వాల్మీకి గోపాల్,పాల సూరి,శంకరయ్య, నల్లప్ప వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హౌసింగ్ ఏఈ ని సన్మానించిన జన సైనికులు

**పామిడి అక్టోబర్ 17 సూర్య న్యూస్** నూతనంగా బాధ్యతలు చేపట్టినటువంటి పామిడి హౌసింగ్ అధికారి మారుతీ ని గురువారం జనసేన పార్టీ నాయకులు సన్మానించారు



అనంతరం జనసైనికులు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పెండింగ్లో ఉండటం వల్ల చాలామంది ఇల్లు లేక నిరుపేదలు వందల సంఖ్యలో ఉన్నారు ఫలాలు లేని వారిని గుర్తించి నిజాయితీగా ఉన్నవారికి ఇచ్చిన ఇల్లు అరగంట ఉన్నవారికి ఎక్కడ ఇబ్బందులు కలగజేయకుండా వారికి లబ్ధి చేయాలని తెలిపారు అనంతరం హౌసింగ్ అధికారి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించడమే కాక ప్రభుత్వం నుండి వచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరికి ఉపయోగించుకునే విధంగా తెలియజేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జి కొట్టాల సూరి,వడ్డే రాము,నక్క రామాంజనేయులు,వీర ప్రతాప్, నాగేంద్ర,,సూర్య,శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాగోలపల్లిలో రామాయణ కర్త వాల్మీకి జయంతి

**తాళ్ళపూడి అక్టోబర్ 18 సూర్య న్యూస్ :** మండలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయిన రాగోలపల్లిలో గురువారం నాడు రామాయణాన్ని రచించిన వాల్మీకి జయంతి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వాల్మీకి గురించి విద్యార్థులకు వివరిస్తూ వాల్మీకి సంస్కృత భాషలో పేరెన్నికగన్న కవి ఈయనే రామాయణాన్ని రాసాడు ఈయన సంస్కృత భాషకు ఆదికవి. శ్లోకమనే ప్రక్రియను ఈయనే కనుగొన్నాడువల్మీకము అనగా పుట్ట...పుట్టనుండి ఉద్భవించిన వాడు అవడం వలన ఈయనకు వాల్మీకి అని పేరు వచ్చింది రాముడి జీవిత చరిత్రను రామాయణముగా మహాకావ్యాన్ని రాసి ఆది కవి అయ్యాడు వాల్మీకి ఎప్పుడూ ఎక్కడా తన జీవిత చరిత్ర వెలిబుచ్చక పోవడంతో చాలా మంది ఈయన పేరు రత్నాకరుదని, పూర్వాశ్రమంలో దొంగ అని, దారి దోపిడీ దారుడు అని అంటారు. ఈయన రాసిన రామాయణంలో 23 వేల శ్లోకాలు ఉన్నాయి రామాయణంలో




4 లక్షల 80వేల పదాలు ఉన్నాయి ఈయన రాసిన రామాయణం దాదాపుగా క్రీ.పూ.500 ల సంవత్సరంలో రాయబడింది రామాయణంలో తెలుపు బడిన విషయాలను అనుసరించి కనీసం లక్ష సంవత్సరాల ప్రాచీనమవ్వ వచ్చునని భారత దార్శనికుల నమ్మకం. వాల్మీకి బ్రతుకుదెరువుకోసం వలస బాట పట్టి, ఆర్య తెగకు చెందిన సప్తఋషుల చేత జ్ఞానోదయం పొంది మహర్షిగా మారి నల్లమల అడవుల గుండా దక్షిణ భారతదేశం, ఆ తర్వాత శ్రీలంకకు వెళ్ళాడు మార్గమధ్యంలో వివిధ ప్రదేశాల్లో బస చేస్తూ తన రామాయణ కావ్యాన్ని దేవనాగరి లిపిలో రాస్తూ తాను వెళ్లిన ప్రదేశాలను గూర్చి పెర్కొన్నాడు శ్రీలంకలో తన రామాయణాన్ని యుద్ధకాండతో ముగించాడు అని రామాయణం హిందువులకు ఎంతో పవిత్రం అని చెప్పారు.

## ఆదికవి వాల్మీకి మహర్షిని


# ఆదర్శంగా తీసుకోవాలి

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**మండలంలో గ్రామ గ్రామాన వాల్మీకి జయంతి వేడుకలు**

**హొళగుంద అక్టోబర్ 17సూర్య న్యూస్:** హొళగుంద మండల కేంద్రంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు.హొళగుంద





మండల కేంద్రంలో స్థానిక వాల్మీకి సర్కిల్ నందు ఉన్న రామాయణ సృష్టికర్త ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేసి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా వాడ వాడల గ్రామ గ్రామాన వాల్మీకి జయంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆదికవి వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపుగా ఊరేగిస్తూ ఆదోని రోడ్డు శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం మీదుగా కోటవీధి మీదగా బస్టాండ్ మీదకు వచ్చి శ్రీ వాల్మీకి మహర్షి సర్కిల్ దగ్గరకు చేరుకుంది.వాల్మీకి మహర్షి ర్యాలీ కార్యక్రమంలో యువకులు గంతులేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.వాల్మీకి జయంతి వేడుకలకు ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి మరియు వక్తలు వాల్మీకి పెద్దలు మాట్లాడుతూ యువత ఆధికవి వాల్మీకిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం రామాయణ సృష్టికర్త ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రవేట్ విద్యాసంస్థలలో కూడా వాల్మీకి మహర్షి జయంతి ఘనంగా నిర్వహించాలని జిల్లా ఉన్నత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం చాలా గర్వించద విషయమని అన్నారు.అదేవిధంగా బోయ వాల్మీకుల చిరకాల కోరిక బోయలను ఎస్టీ రిజర్వేషన్ కోసం స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి పోరాటం కొనసాగిస్తూనే ఉన్నారు కాబట్టి ఇప్పుడైనా కూటమి ప్రభుత్వంలో బోయ వాల్మీకులను గుర్తించి ఎస్టీ రిజర్వేషన్ కల్పించాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి పెద్దలు యువకులు వాల్మీకి కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపుల ప్రారంభం

**గోరంట్ల అక్టోబర్ 17 సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గురువారం నూతన మద్యం షాపులను ప్రారంభించారు.మండలంలో ఉన్న నాలుగు మద్యం షాపులలో భాగంగా ఒక




మద్యం షాపు టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ కు మరియు మరొక షాపు మరియు బిజెపి బోయ లక్ష్మీనారాయణకు మరో రెండు షాపులు ఈడిగ రవీంద్రనాథ్ గౌడ్ కు దక్కాయి,అందులో భాగంగా వెంకటేశ్వర వైన్స్ మరియు లక్కీ వైన్స్ రెండు మద్యం షాపులను మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, బోయ లక్ష్మీనా రాయణ, బాలకృష్ణ చౌదరి, ఉత్తమ రెడ్డి, నిమ్మల శ్రీధర్,మాజీ సర్పంచ్ నరేష్, బెల్లల్లాచెరువు చంద్ర, మనోహర్ ,బొట్టు శ్రీనివాసులు, నరేష్, శ్రీనివాసులు, చంద్ర,కిషోర్ రాయల్, బొబ్బిలి రామ్మోహన్, అజంతుల్లా,వేణుగోపాల్ రాయల్ ,జయరామ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమితోనే గ్రామాలు అభివృద్ధి

**ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ**

**హలహర్వి అక్టోబర్ 17సూర్య న్యూస్** ఎన్డీయే కూటమితోనే గ్రామలు అభివృద్ధి అని ఆలూరు టిడిపి ఇంచార్జి వీరభద్ర గౌడ అన్నారు.గురువారం హలహర్వి ,నిట్రావట్టి గ్రామంలో



ఎంపిడిఓ వరలక్ష్మి అధ్యక్షుతన పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి వీరభద్ర గౌడ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధిని మరిచి కొన్ని వేల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వృధా చేసిందన్నారు.గ్రామాలను అభివృద్ధి చేసే ఘనత ఏ ముఖ్యమంత్రి అయిన ఉన్నారంటే అది సీఎం చంద్రబాబుతోనే సాధ్యమన్నారు.ఆనంతరం హలహర్విలో ఎస్సీ కాలనీలో రూ 28,00,000 రూపాయలుతో సీసి రోడ్లు మరియు గోకులం షెడ్డు రూ,1,90,000 రూపాయలుతో భూమి పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏపీవో కళ్యాణి చక్రవర్తి,ఈసీ శేఖర్ దాస్,టి ఏ రాము,పంచాయతీరాజ్ ఏఈ సోమప్ప,,యు ఆర్ డి రామాంజనేయులు,సర్పంచ్ మల్లికార్జున,టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్,టిడిపి సీనియర్ పచ్చర్లపల్లి పాల్ రెడ్డి,బీజేపీ మండలం కన్వీనర్ బసవరాజు,ఉమకంత స్వామి,టిడిపి యువ నాయకుడు శ్రీధర్,పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, ఈరన్న,ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో...

# వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**తాళ్ళపూడి అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** తహసీల్దార్ కార్యాలయం లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగినది. తహసీల్దార్ రవీంద్ర మాట్లాడుతూ మనిషి మహాను భావుడు అయ్యాడు అని రామాయణం రాయడం వలన అని కొనియాడారు. ఈ



కార్యక్రమం లో డిప్యూటీ తహసిల్దార్ భారతి, ఏ.యస్. ఓ జో డా ల వెంకట్, ఆర్.ఐ రామకృష్ణ వి.ఆర్.ఓ లు, వి.ఆర్.ఏ లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణాలకు ఉచిత ఇసుక ఇవ్వాలి

**ఎమ్మెల్యేకు సీఐటీయూ వినతిపత్రం**


**జగ్గయ్యపేట సెప్టెంబర్17 సూర్యన్యూస్** ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పథకాలు అమలు చెయ్యాలని,



నిర్మాణానికి ఉచిత ఇసుక ఇవ్వాలని సీఐటీయూ గురువారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కు వినతి పత్రం ఇచ్చింది.ఈ సందర్భంగా సీఐటీ యూ నాయకులు మాట్లాడుతూ ఉచితంగా ఇసుక అందిస్తామని చెప్పిన ప్రభుత్వం ఉచితంగా ఇసుక ఇస్తున్నప్పటికీ రవాణా ఛార్జీల పేరుతో గతంలో ఉన్న రేట్ల కన్నా అధికంగా అవుతుంది.ఈ భారాన్ని భరించలేక చిన్న, మధ్యతరగతి నిర్మాణదారులు నిర్మాణాలు అర్ధంతరంగా ఆపివేస్తున్నారు. ఫలితంగా భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోయాయి. ప్రభుత్వం ఇసుక పాలసీని సమీక్ష చేసి ధరలు అందుబాటులో ఉండేలాగా, అవసరమైన వినియోగదారులకు ఇసుక వెంటనే సరఫరా జరిగేటట్లుగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు షేక్ గౌస్ మియా,రాము,నాయకులు రామనాధం, రవి,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రాలయం నియోజవర్గం పరిధిలో పల్లె పండుగ







**మంత్రాలయం అక్టోబర్17 సూర్య న్యూస్** మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి మన టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి మాధవరం మాజీ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి వాల్మీకి జయంతి సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసిన మాధవరం మాజీ సర్పంచ్ మంత్రాలయం మండలం మాలపల్లి, సౌలాహళ్లి, మరియు సుంకేశ్వరి గ్రామాలలో మాధవరం మాజీ సర్పంచ్ ఎన్.రఘునాథ్ రెడ్డి ,మంత్రాలయం మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య , జిల్లా అధికార ప్రతినిధి చావిడి వెంకటేష్ , గోపాల్ రెడ్డి ఎంపీడీఓ ,ఏపీవో ,పంచాయితీ రాజ్ %రాజు% ,కూటమి ప్రభుత్వ కార్యక్రమం పల్లె పండుగ లో పాల్గొని నాలుగు గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఎన్.రఘునాథ్ రెడ్డి మరియు నాయకులు మాట్లాడుతూ అభివృద్ధికై మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ మరియు ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి గత ప్రభుత్వంలో ఎన్నడూ చూడని ఫండ్స్ ను శాంక్షన్ చేసి మన మంత్రాలయం అలాగే పల్లెలు అభివృద్ధికై నిరంతరం శ్రమిస్తున్నారు అని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు మూడు గ్రామాల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య



# మహా కవి వాల్మీకి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మహిళలు

**దుత్తలూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్** వాల్మీకి మహర్షి జయంతిని నియోజక వర్గ వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో వాల్మీకి సోదరి మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయ ఆలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నియోజకవర్గ వాల్మీకి సాధికారిక కన్వీనర్ చల్లా ప్రసాద్ మాట్లాడుతూ, రామాయణ మహా కావ్యాన్ని రచించిన గొప్ప వ్యక్తి వాల్మీకి మహర్షి అని, ఆయన రచించిన రామాయణం అందరిలో ఐక్యతను పెంచుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ రామాయణ మహాకావ్యాన్ని ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి వస్తారని తెలిపారు. అలాంటి మహా కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి రోజున ఆయనను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వాల్మీకి మహిళా మణులు పాల్గొన్నారు.



## ఘనంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి

**ప్యాపిలి అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాడిగా జీవితం గడిపి సప్తఋషుల బోధనల ద్వారా "ఆదికవి మహర్షి " గా మారి అద్భుతమైన రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని ప్యాపిలి ఎస్సై మధుసూదన్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని అన్నారు. రామాయణంలోని మహాకావ్యాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమం లో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




**వాల్మీకి జీవితం భావితరాలకు ఆదర్శం:-** ఎన్నో మానవతా విలువలు కలిగిన రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి భావి తరాలకు ఆదర్శనీయమని ప్యాపిలి పట్టణ వాల్మీకి నాయకులు , చిన్నపోదిళ్ల వాల్మీకి నాయకులు అన్నారు. ప్యాపిలి పట్టణంలో అలాగే చిన్నపోదిళ్ల గ్రామం లో వాల్మీకి జయంతి సందర్భంగా రాజకీయపార్టీలకు అతీతంగా వాల్మీకి విగ్రహానికి పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి వాల్మీకి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి నాయకులు మాట్లాడుతూ వాల్మీకి బోయలు అన్ని రంగాల్లో రాణించాలని, ముఖ్యంగా విద్య, ఉద్యోగం, రాజకీయంగా ఎదగాలని తెలిపారు. మైదాన ప్రాంత వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్యాపిలి వాల్మీకి నాయకులు బంగి నాగరాజు, పరంగి వెంకటేష్, జక్కల చెరువు సురేష్, క్రిష్టిపాడు చంద్ర, మేడగట్టి అచ్చన, బాల రంగయ్య, చిన్నపోద్దిల్లా వాల్మీకి నాయకులు రాజు,భాస్కర్,మల్లికార్జున, రామాంజనేయులు, కుమార్,వ జయకృష్ణ, సతీష్, సాయి కుమార్, మద్దిలేటి తదితర వాల్మీకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారు ఉత్సవాల ఊరేగింపులో బాణసంచా కాల్పులు అద్భుతం

**నిర్వాహకుడిని ఘనంగా సత్కరించి, రూ. 25 వేలు నగదు అందజేసిన**

**రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు**





**తూర్పుగోదావరి /గోకవరం అక్టోబర్ 17 సూర్య న్యూస్:** దేవీచౌక్ శ్రీ కనకదుర్గమ్మ వారి నవరాత్రి మహోత్సవాలు పురస్కరించుకొని, అమ్మవారు ఊరేగింపు కార్యక్రమం అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగిందని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలను తిలకించడానికి గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి కొన్ని వేలమంది ప్రజలు తరలివచ్చారని, వారందరి మనసులను రంజింప చేసి, ఆనందం కలిగించేలా కింతాడ రమణ, దుర్గ వారి సిబ్బంది ఊరేగింపులో అద్భుతంగా బాణసంచా కాల్పులు చేపట్టారన్నారు. ఇవి తన మనసుకుకు ఎంతో సంతోషాన్ని కలిగించాయన్నారు. కింతాడ రమణను ఘనంగా సత్కరించి, వారికి వాళ్ల సిబ్బందికి కలిపి రూ.25 వేలు నగదును బహుమతిగా అందజేశారు. అలాగే భర్త చనిపోయి ఏ ఆదరణ లేని మహిళలకు, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ప్రతి నెల 25 కిలోల బియ్యం బస్తాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, దీనిలో భాగంగా కామరాజుపేట గ్రామం నుంచి 15 మంది మహిళలు తమకు కూడా సహాయం చేయాలని తన వద్దకు రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే వారికి కూడా బియ్యం బస్తాలు అందిచేలా చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాధరావు శర్మ కట్టా నూకేశ్వర విజయ్ కళ్యాణ్ పాల్గొన్నారు.

## మురమండ సొసైటి సభ్యులతో సమావేశం

**పులుగుర్త వస్త్రాలకు మోడీ కుర్తా తరహాలో ప్రాచుర్యం కల్పించాలి**

**ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెస్టివల్ లో ఒక స్టాల్ కోసం ప్రతిపాదనలు పంపాలి- కలక్టర్ పి ప్రశాంతి**

**రాజమహేంద్రవరం సిటీ అక్టోబర్ 17సూర్య న్యూస్:** జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో చెనేత, ఇతర అనుబంద శాఖల అధికారులతో , పులుగుర్త, మురమండ సొసైటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇప్పటికే పులగుర్తి చేనేత వస్త్ర సొసైటి కి తనదైన ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఆ చేనేత వస్త్రాలకు మరింత గుర్తింపు కలుగ చేసేందుకు, విలువ ఆధారిత గుర్తింపు తీసుకుని రావాల్సి ఉందన్నారు. దేశ ప్రధాని మోడీ ధరించే ఖుర్తా కు ఒక ప్రత్యేక గుర్తింపును కలిగి ఉన్న దృష్ట్యా, ఆ తరహా వస్త్ర ధారణ విధానము ను పులుగుర్త చేనేత వస్త్ర పరిశ్రమ కు అనుగుణంగా విలువ ఆధారిత గుర్తింపు తీసుకుని రావాల్సి ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ ఇతర కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో పులుగుర్త వస్త్రాల తో ఒక ఫ్యాషన్ ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు. నేడు యువత కుర్తా పైజామా, మహిళలు పంజాబీ డ్రెస్, ఇతర ఆకట్టుకునే వస్త్ర ధారణ కు ఆసక్తి చూపుతున్న దృష్ట్యా, పులగుర్తి చేనేత బట్టలు ఆమేరకు డిజైన్ చేయించి మార్కెట్ లోకి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. కొత్తదనానికి ఎప్పుడూ యువత ప్రాధాన్యతా ఇస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. నవంబర్ 14 నుంచి జాతీయ స్థాయి చేనేత వస్త్ర ప్రదర్శన పులగుర్త చేనేత వస్త్ర స్టాల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో భాగంగా పులగుర్త వస్త్రాలకు ప్రాచూర్యం కల్పించే దిశలో ఒక బ్రాండ్ అంబాసిడర్ గుర్తించాల్సి ఉందనీ సభ్యులు సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చేనేత జౌళి అధికారి / ఇన్చార్జి ఉప సంచాలకులు కే ఎస్ పెద్దిరాజు ,పులుగుర్త కార్యదర్శి సత్యనారాయణ రాజు , మురముండ కార్యదర్శి, పోతు రాజు, అభివృద్ధి అధికారి రవికుమార్ పాల్గొన్నారు.



# వాడవాడలా వెల్లి వెలిసిన వాల్మీకి జయంతి వేడుకలు

**వాల్మీకీ జీవితం అందరికీ ఆదర్శం - ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**

**హొళగుంద అక్టోబర్ 17 సూర్య న్యూస్:** ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శమని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండలకేంద్రంలోని వాల్మీకి నాయకులు ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనకు మండల వాల్మీకి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ రామాయణాన్ని లిఖించి భారతదేశ సాంప్రదాయ సంస్కృతిని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహర్షి వాల్మీకి. వాల్మీకి జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని చిన్నహ్యాట, పెద్దహ్యాట, గజ్జహళ్లి, వందవాగిలి, హెబ్బటం తదితర గ్రామాలలో వాల్మీకి నాయకులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా నేడు వాల్మీకి సోదరులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా వాల్మీకులు విద్యాపరంగా అభివృద్ధి చెందితే అన్ని విభాగాలుగా అభివృద్ధి చెందినట్లని తెలిపారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై ఆధారపడి ఉండడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకులను ఎస్టి జాబితాలో చేర్చేందుకు ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు టిడిపి మండల కన్వీనర్ తుంబలం తిప్పయ్య, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పంపాపతి, సింధు వాలం కృష్ణయ్య, తోక వెంకటేష్, వీరన్న గౌడ,ఎర్రి స్వామి,హనుమప్ప,కోనేరు దుర్గప్ప, దిడ్డి తిక్కస్వామి, తుంబలం సిద్ధప్ప, రారావి సిద్దు, యువ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉదయగిరి నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పల్లె పండగ

**శరవేగంగా జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణం**

**కొండాపురంలో కాకర్ల పల్లెపండగ**

**కొండాపురం అక్టోబర్ 17 సూర్య న్యూస్** మండలంలో జరిగిన పల్లెపండగ కార్యక్రమంలో అధికారులు, కూటమి నేతలతో కలసి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా రూ.21.68 లక్షల ఉపాధి హామీ నిధులతో గొట్టి గుండాల గ్రామంలో, రూ.10.20 లక్షల ఉపాధి హామీ నిధులతో ఉప్పులూరు గ్రామంలో అలాగే రూ.16 లక్షల ఉపాధి హామీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శిలాఫలకమును ఆవిష్కరించి, భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణంలో పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఘనంగా జరుగుతుందని, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కళ్యాణ్ ఆదేశాల తో కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో గ్రామాల్లో నాలుగున్నర వేల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతునాయని అన్నారు. గడిచిన ఐదేళ్ల వైకాపా పాలనలో గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పంచాయతీ వ్యవస్థ ఎంత నిర్వీర్యం అయ్యిందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కాకర్ల సురేష్ పేర్కొన్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో కొండాపురం మండల స్థాయి నాయకులు, గొట్టిగుండాల, ఉప్పులూరు, చింతల దేవి గ్రామ కూటమి నాయకులు,కూటమి కార్యకర్తలు,అధికారులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## కొండగుంటూరు గ్రామంలో ఘనంగా పల్లె పండుగ కార్యక్రమం

**తూర్పుగోదావరి /రాజానగరం అక్టోబర్ 17 సూర్య న్యూస్:** కొండగుంటూరు గ్రామంలో జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాజానగరం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా ప్రా రం భించిన రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బల రామకృష్ణ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరీ బిజెపి పార్టీ ఇంచార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి ముందుగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో భాగంగా కొండగుంటూరు గ్రామంలో పలు అభివృద్ధి పనులు మరియు (%వీ+చీ=జు+టా%) నిధులు 27 లక్షల రూపాయల అంచనా వ్యయంతో %ాబొ% స్కీమ్ అభివృద్ధి పనులు, సిసి డ్రైన్ మరమ్మత్తులు మరియు సిసి డ్రైన్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేయడం జరిగింది.



## అక్షరాస్యత తోనే మానవ వనరుల అభివృద్ధి

**'ఉల్లాస్' కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు**

**స్వచ్ఛంద ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది ద్వారా బోధన**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు అక్టోబర్ 17 సూర్య న్యూస్** అక్షరాస్యత తోనే మానవ వనరుల అభివృద్ధి సాధ్యమవుతుందని, "ఉల్లాస్" కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.గురువారం




కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో వయోజన విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉల్లాస్ కార్యక్రమం అమలు పై జిల్లా స్థాయి కన్వర్జెన్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు చర్యలు చేపట్టను న్నామన్నారు.. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి గ్రామం లో 50 ఏళ్ల లోపు ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి, వారికి చదవడం, రాయడం నేర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల్లో ఉన్న వారిని చింత ఉపాధ్యాయులు గా గుర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.. వీరితో పాటు సచివాలయ ఉద్యోగులను కూడా ఇందులో భాగస్వాములు చేయాలన్నారు.. ప్రతి సచివాలయ ఉద్యోగి సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఐదు నుండి పదిమంది నిరక్షరాస్యులను ఎంపిక చేసుకుని చదువు చెప్పేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జడ్పీ సీఈఓ ను ఆదేశించారు.. వారికి వీలున్నప్పుడు తరగతులు బోధించేలా చూడాలని కలెక్టర్ సూచించారు. తరగతులకు సంబంధించిన మెటీరియల్, వీడియోలను వాట్సప్ ద్వారా సచివాలయం సిబ్బందికి పంపించేలా చర్యలు తీసుకోవాలని వయోజన విద్యా శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. పొదుపు సంఘాల మహిళలు, సచివాలయం సిబ్బంది సర్వే చేసి గ్రామంలో నిరక్షరాస్యుల జాబితాను తయారు చేసుకోవాలన్నారు. పొదుపు సంఘాల్లో వాలంటీర్ టీచర్లను గుర్తించాలని కలెక్టర్ డిఆర్డిఎ ఎపిడి ని ఆదేశించారు. ముందుకు వచ్చిన వాలంటరీ టీచర్లక, సచివాలయ సిబ్బందికి పురస్కారాలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. తరగతుల నిర్వహణకు అంగన్వాడీ కేంద్రాలను గుర్తించాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు. అక్షరాస్యతా తరగతులు సక్రమంగా నిర్వహించేలా పంచాయతీ సెక్రటరీలు, ఈవోపీఆర్డీలు, ఎంపీడీవోలు పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంఈఓ లు,హెడ్మాస్టర్లు, టీచర్లు సమర్థవంతంగా తరగతులు నిర్వహించేందుకు తగిన శిక్షణ, సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. చదువు నేర్చుకున్న వారికి ఆరు నెలలకు ఒకసారి ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు నిర్వహించి, సర్టిఫికేట్ అందజేయబడుతుందని కలెక్టర్ తెలిపారు.. 6 నెలలకు ఈ అంశం పై అన్ని మండలాల ఎంపిడిఓ లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమం అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, వయోజన విద్య శాఖ డెప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఓ శామ్యూల్, డిపిఓ భాస్కర్, సమాచార శాఖ ఉప సంచాలకులు జయమ్మ,ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఎ ఎపిడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించిన నాడే వాల్మీకులకు నిజమైన పండుగ**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 17 సూర్య న్యూస్ :** వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా గురువారం కొత్తపల్లి సర్కిల్ నందు వాల్మీకి మహర్షి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి, నివాళు లర్పించిన. స్థానిక శాసనసభ్యులు నంద్యాల వరదరాజుల రెడ్డి. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సోదరులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా మరియు దేశవ్యాప్తంగా వాల్మీకి సోదర సోదరీమణులు అందరూ వాల్మీకి మహర్షి జయంతిని ఒక పండుగలా జరుపుకోవాలి అని రాష్ట్రంలోని వాల్మీకి సోదర సోదరీమణుల అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని వాల్మీకి మహర్షిని ప్రార్థించుకున్నాను అని తెలిపారు. వాల్మీకి సంఘాన్ని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులను చైతన్య పరుస్తూ వాల్మీకుల హక్కుల సాధన కొరకు పోరాటం చేస్తూనే ఉన్నామని పోలేపల్లి ఆంజనేయులు తెలిపారు. మా వాల్మీకుల పోరాటాల ఫలితంగా వాల్మీకుల కొరకు వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది, అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వమే జరిపేటట్లు జీవోలు పాస్ చేయడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు , రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ క్యాబినెట్ మీటింగ్లో వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని జీవో పాస్ చేయడం జరిగిందని అన్నారు. వాల్మీకుల చిరకాల కోరిక మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులందరినీ ఎస్టీలుగా గుర్తించాలని,రాష్ట్ర ప్రభుత్వం ఎన్ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాల్మీకులందరిని ఎస్టీలుగా గుర్తిస్తున్నట్లుగా బిల్ పాస్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కు పంపించడం జరిగిందన్నారు . ప్రస్తుతం వాల్మీకుల ఎస్టీ బిల్లు కేంద్రంలో పెండింగ్లో ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న వాల్మీకులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా ఐకమత్యంతో పోరాటాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని ప్రెసిడెంట్ పోలేపల్లి ఆంజనేయులు,పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని వాల్మీకుల ఒదరూ చైతన్యవంతులై వాల్మీకి సోదర సోదరీమణులు తమ పిల్లలను బాగా చదివించాలని పోలేపల్లి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకులు సామాజికంగా, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించిన నాడే వాల్మీకులకు నిజమైన పండుగని అప్పటివరకు వాల్మీకుల బాగుపడవని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని వాల్మీకులందరూ, వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేంతవరకు రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకతాటి పైకి వచ్చి ఉద్యమాలు చేయుటకు సిద్ధంగా ఉండాలని వాల్మీకి సంఘ నాయకులు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమం లో అధ్యక్షులు పోలేపల్లి ఆంజనేయులు, సెక్రెటరీ గోపాల్, రాంబాబు, నాగ సురేష్, మేకల వెంకట సుబ్బయ్య, గురువయ్య, బ్రహ్మయ్య, పెన్నా నగర్ బాలాజీ, వాల్మీకి సంఘ నాయకులు, వాల్మీకి కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

